జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 7 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :264 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

# ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు



- ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలి
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు
- ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్రపతి
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**అమరావతి**

డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ–కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ - మిగతా3లో



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్ళారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

- రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుంది



**అమరావతి**

ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వర్చువల్?గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి - మిగతా3లో

# 'స్త్రీశక్తి' పథకానికి అపూర్వ ఆదరణ




- ఏపీలో 'స్త్రీశక్తి' స్కీమ్ మరో రికార్డ్
- 100 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు
- రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది
- గతేడాది ఆగస్ట్ 15న దీన్ని ప్రారంభించారు
- తాజాగా 100 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు దాటి సరికొత్త మైలురాయిని చేరుకుంది.

# విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమొక్రసీ పేరుతో ఢిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

# స్థానిక సమరానికి కూటమి సిద్ధం

- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- స్థానాల సర్దుబాటుపై చర్చ
- స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు.
- రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు–పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం.
- సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఆశిస్తున్న స్థానాల జాబితాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కూటమి సమన్వయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కీలక అడుగు వేశారు. సీట్ల సర్దుబాటు నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి బలాబలాలపై ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటల పాటు వన్ టు వన్‌గా చర్చించారు. ఈ భేటీకి కొనసాగింపుగా రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కూటమి వ్యూహం, స్థానాల పంపకం, సమన్వయ యంత్రాంగాన్ని ఒక కొలిక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఇద్దరి అధినేతల భేటీ సాగింది. స్థానిక సమరానికి కూటమి సిద్ధమవుతున్న వేళ అమరావతిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల అంతర్గత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి - మిగతా3లో

# మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

## వరుపుల సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసిన చిలుకూరి రాంకుమార్



**శంఖవరం:అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా కాకినాడ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇంచార్జి చిలుకూరి రాంకుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరి రాంకుమార్ మాట్లాడుతూ, వరుపుల సుబ్బారావు రాజకీయ ప్రస్థానం ప్రజాసేవకు అంకితమైందని, జనసేన పార్టీలో ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలం బీజేపీ అధ్యక్షులు లవుడు శ్రీను, ప్రత్తిపాడు మండలం బీజేపీ అధ్యక్షులు ఊట వీరబాబు, రౌతులపూడి నాయకులు గంట గోపి, అల్లు బుజ్జి, సుర్ల శ్రీనివాసు, మనేల్తి రమణ, యామల దొర తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలి.సిఐటియు



**నంద్యాల:అక్టోబర్=06 ప్రజాజ్వోతి** నంద్యాల-వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల డిఎం అండ్ హెచ్ ఓ శారదాబాయి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ ఏపీ హెల్త్ సెక్రటరీల జిల్లా కార్యదర్శి కే పద్మావతి యూనియన్ నాయకురాల్లో వి సుధా శశికళ విజయలక్ష్మి విజయలక్ష్మీబాయి లతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు గారు మాట్లాడుతూ హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేయాలని తల్లి బిడ్డలకు అందించే ప్రతి సర్వీసును యూడ్ (యు- విన్. అన్వల్. ఆర్. సి.హెచ్) యూప్ లలో కాకుండా ఓకే యూప్ లు కల్పించాలనీ అర్హులైన హెల్తు సెక్రటరీలకు ఎంపీహెచ్ఏ (ఫ్) లుగా ప్రమోషన్లు కల్పించాలని యాప్ ఎల్ యుసర్వేల పని భారాన్ని వెంటనే తగ్గించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి (ఎఫ్ ఆర్ ఎస్) నుండి మినహాయింపు ఇవ్వాలి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో జిల్లాలో ఉన్నటువంటి హెల్త్ సెక్రెటరీలందరూ పాల్గొనాలని అలాగే 29/ 10 2026 తేదీన విజయవాడలో ధర్నా చౌక్ లో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో హెల్త్ సెక్రటరీ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు

## కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి



**ప్రజా జ్యోతి న్యూస్** వైద్యశాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టర్ నర్సింగ్ సిబ్బంది డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. ఉద్యోగుల పిలుపుమేరకు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నర్సింగ్ సిబ్బంది చేపట్టిన ఆందోళనకు మాల మహానాడు నాయకులు పాలాజీ వెంకటస్వామి, బిర్రు చెన్నయ్య మద్దతు తెలిపారు. 20 ఏళ్లుగా సేవలందిస్తున్నా ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. 100% గ్రాస్ శాలరీ, పిఎఫ్ సహా అన్ని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చే వరకు నేటి నుండి తాము విధులకు హాజరు కామని హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రఫిక్ పాషాకి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై డాక్టర్ రఫిక్ పాషా సానుకూలంగా స్పందించారని నర్సింగ్ సిబ్బంది తెలిపారు.

## దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీమత్ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు బనగానపల్లె పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.





**బనగానపల్లె:అక్టోబర్=06 ప్రజాజ్వోతి** ఈ సందర్భంగా బనగానపల్లె శ్రీ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం మరియు వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో రూపొందించిన శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సీఎం చంద్రబాబును కలిసిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బిర్రు గురప్ప



**ప్రజా జ్యోతి న్యూస్** జల్ జీవన్ మిషన్ 2.0 కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిర్రు గురప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిర్రు గురప్ప ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సీఎంతో కొద్దిసేపు చర్చించినట్లు సమాచారం. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెముడులంక న్యూ కాలనీలో శ్రీ బాల గణపతి స్వామి వారి ఆలయం వద్ద ఘనంగా మహా అన్నసంతర్పణ.



**ఆలమూరు, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలోని న్యూ కాలనీలో శ్రీ బాల గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ బాలగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాల 14వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అతి భారీ ఎత్తున మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో న్యూ కాలనీ శ్రీ బాల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి చెముడులంక గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సుమారు 5 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని,అన్నసంతర్పణ కార్యక్రమం విజయవంతం కావడానికి విరాళాలు అందించిన దాతలకు, పాల్గొన్న భక్తులకు, గ్రామ ప్రజలకు,శ్రీ బాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా అన్నప్రసాదం వడ్డనలో సేవలందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ కాలనీ శ్రీ బాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దలితుల జోలికి వస్తే సహించేదే. లేదని మాలల రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అన్నారు



**బనగానపల్లె:అక్టోబర్ =06 ప్రజాజ్వోతి** దళితుల జోలికి వస్తే సహించేలేదని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి రాయలసీమ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ బి మద్దిలేటి హెచ్చరించారు మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాట్లాడుతూ బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో సర్వేనెంబర్ 57 నందు ప్రభుత్వ భూమి గత 50 సంవత్సరాలుగా మాల కులం కు చెందిన వారి అనుభవంలో ఉండగా అక్కడ ఆ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడానికి ఉన్నారు అయితే అదే గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాలు ఆ స్థలమును కబ్జా చేసి ఆక్రమించుకోవడానికి ఉన్నారని వారు ఆరోపించారు సదురు స్థలం విషయమై బనగానపల్లె తాసిల్దార్ కి ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదు వారు ఆరోపించారు ఈ విషయంలో గురువారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి జాయింట్ కలెక్టర్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు దళితులకు న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు యన్న సత్యం పలుకూరు గ్రామానికి చెందిన జి బాల తిమ్మజ తిమ్మరాజా తదితరులు పాల్గొన్నారు

## షేక్ ఖాజా హుస్సేన్ కి ఆర్థిక సాయం చేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :అక్టోబర్=06 ప్రజా జ్వోతి** బనగానపల్లె పట్టణానికి చెందిన హమాలీ కూలీ షేక్ ఖాజా హుస్సేన్ తన విధులు ముగించుకుని తిరిగి వెళ్తుండగా బైక్ ఆక్సిడెంట్ అయ్యి తన ఎడమ కాలు గాయపడినది. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా రూ.5,000 వైద్య సహాయం అందజేయడం జరిగింది, కార్మికుల సంక్షేమానికి బీసీ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## 6వ వార్డులో వైసీపీకి బలమైన నాయకత్వం



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు పట్టణంలోని 6వ వార్డులో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో బైరాపురం ఫయాజ్‌కు వార్డులో పార్టీ కార్యక్రమాల బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బైరాపురం ఫయాజ్ ఆధ్వర్యంలో 6వ వార్డులో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తున్నారు. వార్డులోని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా 6వ వార్డుకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఫయాజ్ ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డులో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు,నాయకులు--కార్యకర్తల సమన్వయంపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు 6వ వార్డులో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్ల సాధనకు 21వ రోజు రిలే నిరాహారదీక్ష,మద్దతు తెలిపిన గుమ్మిలేరు మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు,రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేత.



**ఆలమూరు అక్టోబర్ 6(ప్రజాజ్యోతి):**గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం 21వ రోజుకు చేరుకుంది. ఆలమూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో వీఆర్ఏలు రిలే నిరాహారదీక్ష చేపట్టి తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీఆర్ఏల రిలే నిరాహారదీక్షకు గుమ్మిలేరు మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, కార్యదర్శి కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరిగ మంగలక్ష్మి, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బీబీతో పాటు మండలంలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామం తుపాకులగూడెంలో సీసీ రోడ్డు,డ్రెయిన్ నిర్మాణాలకు ఎండిఓ, కూటమి నాయకులు క్షేత్రస్థాయి పరిశీలన.



**ఆలమూరు, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని తుపాకులగూడెం ప్రాంతంలో ప్రతిపాదిత సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు సంబంధించి ఎండీఓ ఏ. రాజు, కూటమి నాయకులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. తుపాకులగూడెం ప్రాంతంలో రహదారి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేక స్థానికులు గత 7 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు పరిశీలించారు. ప్రతిపాదిత సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించడంతో పాటు, పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు, స్థల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎండీఓ ఏ. రాజు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తుపాకులగూడెం ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారుల అంచనాల ప్రకారం ఇక్కడ సుమారు 198 మీటర్ల పొడవు గల రోడ్డు, 2.4 మీటర్ల వెడల్పు, ఈ వెడల్పు లోనే డ్రైనేజీ వస్తుందని,ఇది లో లెవెల్ ఏరియా కారణంగా ఇక్కడ ముందుగా రోడ్డుపై గ్రావెల్ పోసి పైకి లేపిన తరువాత సిసి రోడ్,డ్రైనేజీ నిర్మాణం చెయ్యాలని మొత్తంగా దీనికి సుమారు రూ. 15 లక్షలు వ్యయం అవుతాదని అధికారులు అంటున్నారు. స్థానికులు తమ సమస్యలను అధికారుల,కూటమి నాయకులు దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, బీజేపీ ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు, పంచాయతీ సెక్రటరీ పాలంగి రాజు, గ్రామ సచివాలయం సర్వేయర్ మాగాపు సుదర్శన్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మొగిలి వంశీకృష్ణ,పంచాయతీ గుమస్తా శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది,జనసైనికుడు నాగిరెడ్డి మహేష్,స్థానికులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా చెన్నూరులో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం





**చెన్నూరు:** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలం 10వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని చెన్నూరు మండల బీజేపీ అధ్యక్షుడు పి. వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి, సీకే దిన్నె సీడీపీఓ గుర్రమ్మ హాజరయ్యారు. అలాగే కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి సంగటి రామ్మోహన్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోవిందు గణేష్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లూరు భాస్కర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు ఇంద్రిడి శివరెడ్డి, బీజేపీ నాయకులు టీఏ రామిరెడ్డి, బీజేపీ జిల్లా సెక్రటరీ భరత్ రెడ్డి, ముకుంద రెడ్డి, అంకిరెడ్డి, ఇట్టెం శివం యాదవ్, దొమ్మర శ్రీనివాసులు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెడబల్లె వెంకటరామిరెడ్డి గారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను నాయకులు అభినందించారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సేవలను ప్రత్యేకంగా కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. సమాజంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం లక్ష్యం పేదల సొంతింటి కల సాకారం

**రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి**

**నంద్యాలలో ఘనంగా 233 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి ఫరూక్**

**నంద్యాల :అక్టోబర్ =06 ప్రజాజ్యోతి** రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మార్కెట్ యార్డులో పేదలకు ఉచిత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమేనని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఎంతో కీలకమని, ఆ కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు



చేస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ఎటువంటి పక్షపాతం లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశామని తెలిపారుఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, ట్రైన్ సబ్ కలెక్టర్ ప్రియాంక



టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఎమ్మార్వోలు శ్రీవాణి శ్రీనివాసులు, ఎంపీడీవో సుగుణ శ్రీ మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వేడంగిలో ఆనందోత్సాహాలతో సాగిన అంగన్వాడీ ఉత్సవం

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 6.** పోడూరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ సిహెచ్. ఇందిర ఆదేశాల మేరకు జరుగుతున్న అంగన్వాడి ఉత్సవం మహా పోషణ కార్యక్రమంలో భాగంగా పోడూరు మండలం వేడంగిలో పంచాయతీ కార్యాలయం వద్ద ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కె మోహన రాణి పర్యవేక్షణలో మంగళవారం జరిగిన అంగన్వాడీ కేంద్రాల ఉత్సవం మహా పోషణ కూటమి నాయకుల సమక్షంలో ఆనందోత్సహాల మధ్య జరిగింది. సూపర్ వైజర్ కె మోహన రాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని ప్రతి గర్భిణీ, బాలింత, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషకాహారము అందించడం జరుగుతున్నద న్నారు. గర్భిణీలు బాలింతలకు బియ్యము కందిపప్పు మంచి నూనె తో పాటు నెలకు 25 కోడిగుడ్లు అందచెయ్యటం జరుగుతున్నద న్నారు. పిల్లలకు పోషకాహా రంగా బాలామృతం కిట్టు అందజేయడం జరుగుతున్నదన్నారు. అంగన్వాడి కేంద్రం పిల్లలకు తల్లి లాంటిదని అన్నారు గృహ హింసకు గురయ్యే మహిళలకు రక్షణ, బాల్య వివాహాల నిరోధం పై అవగాహన కౌమర్య బాలికలు ఆరోగ్య పరంగా తీసుకోవలిసిన జాగ్రత్తలపై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నద న్నారు. ఏఎన్ఎం రాధిక మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటానికి కూరగాయలు ఆకుకూరలు ఎక్కువగా తినటం వలన సరైన పోషకాలు అందుతాయన్నారు. టిడిపి నాయకులు కుక్కల



మునీంద్రరావు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పిల్లల పోషణకు గర్భిణీ స్త్రీలు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం అందించడానికి కొట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారం సక్రమంగా ప్రతిదారులకు అందేలా చూడాలని అన్నారు ప్రతినెల లబ్ధిదారులతో అంగన్వాడీ కేంద్రం వద్ద సమావేశం ఏర్పరచి కూటమి నాయకులను కేంద్రాలకు పిలిస్తే అంగన్వాడి కేంద్రాలు పనితీరును కేంద్రం ఇస్తున్న పథకాలను లబ్ధిదారులకు వివరించటం జరుతుందన్నారు. లబ్దిదారులకు సమస్యలు ఏమైనా ఉంటే తెలుస్తుంద అన్నారు. కొట్టి రామం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అంగన్వాడీ కేంద్రాల నుండి అమలు చేస్తున్న పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలని కాన్వెంట్ కి కాకుండా అంగన్వాడికి పంపించేలా చూడాలన్నారు. ఏ ఎన్ యమ్ వి జ్యోతి మాట్లా డుతూ ప్రతి గర్భిణీ, బాలింత, చిరుధాన్యాలు తీసుకోవాలని ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని అన్నారు. సొసైటీ అధ్యక్షులు లంకలపల్లి రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అందించే సేవలను అర్హులందరూ లబ్ధి పొందాలని అన్నారు బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జి కొండేటి సర్వేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు సేవలు అందించడంలో సేవా లోపం లేకుండా పని చేయాలన్నారు బిజెపి మండల కార్యదర్శి కనుమూరి గోపాల కృష్ణం రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవకు గుర్తుగా బిజెపి చేస్తున్న సేవా సంకల్ప్ లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల వద్ద జరుగుతున్న ఉత్సవాలలో అంగన్వాడీ టీచర్లను సత్కరించడం జరుగుతున్నద న్నారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు చింతపల్లి రమేష్ శెట్టి ఆధ్వర్యంలో కూటమి నాయకులు అంగన్వాడీ టీచర్లను సూపర్వైజర్ ఉమారాణిని ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని శాలువాలు బొకేలతో సత్కరించారు. బీజేపీ టీడీపీ జనసేన నాయకులు కౌరు నాగబాబు వల్లూరి ప్రసాద్ మేడపాటి వెంకట సురేంద్రరెడ్డి చెల్లబోయిన రమేష్ బాలం పురుషోత్తం దూబా వెంకటేశ్వర రావు లంకల పల్లి గంటయ్య నాయుడు పూతినిడి రంగారావు తోకలపూడి లక్ష్మి అంగన్వాడీ టీచర్లు కే పద్మ బి రత్నకుమారి ఎల్ జగదీశ్వరి డి సీతారామ లక్ష్మి వి అన్నపూర్ణ భవాని పంచాయతీ సిబ్బంది అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సేవా సంకల్పహెల్త్ క్యాంప్

**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 6** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని మంగళవారం నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సంకల్ప్ అభియాన్ భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌నుడోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని..ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



## 21 వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక పోరాటం

**న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని.ఎంఆర్ ఒ కార్యాలయం ఎదుట ఆందోళన**



**బనగానపల్లె:అక్టోబర్=06 ప్రజాజ్యోతి బనగానపల్లె:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక ధర్నా 21వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బనగానపల్లె ఎంఆర్ ఒ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు శాంతియుతంగా నిరసన కొనసాగించారు.

**వీఆర్ఏల ప్రధాన డిమాండ్లు**

- వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలి.
- నామినీ వీఆర్ఏలందరికీ ఒకేసారి ఉద్యోగాలు కల్పించాలి.
- అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలి.
- మరణించిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు వయోపరిమితి లేకుండా ఉద్యోగాలు కల్పించాలి.
- **వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత, సంక్షేమం కల్పించాలి.**

21 రోజులుగా వివిధ రూపాల్లో శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తున్నప్పటికీ సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వీఆర్ఏ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీర, సత్య నారాయణ, లక్ష్మీ నారాయణ, చిన్న మద్దిలేటి, మద్దయ, వేంకట రవి, బాల నాయుడు తదితర వీఆర్ఏలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా శాంతియుత ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## సకాలంలో వర్షాలు కురవాలని వరుణ యాగం

**క్షీర భావనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ బాపట్లలోని శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం వరుణ జపములు, వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బయాలజీ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు సస్పెండ్

**గాలివీడు:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వెలిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ డీఈఓ సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. పదో తరగతి విద్యార్థినితో వాట్సాప్ చాటింగ్ చేస్తూ, ఫోన్‌లో మాట్లాడినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ అనంతరం విద్యాశాఖ ఈ చర్యలు చేపట్టింది. ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## చింతూరు సబ్ డివిజన్ డీఎస్పీ గా ఉదయ పావని




**చింతూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** పోలవరం జిల్లా -- రంపచోడవరం చింతూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్‌గా కె. ఉదయ పావని పదవి బాధ్యతలను మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కె. ఉదయ పావని ని,సి ఐ, గోపాలకృష్ణ, యస్, ఐ సంతోష్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్న గాలివానకే కరెంట్ కట్.. గాలివీడు ప్రజలకు తప్పని విద్యుత్ కష్టాలు!

**గాలివీడు: ఆంధ్రప్రభ :06/10/26**

గాలివీడు మండలంలో అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా

**గాలివీడు:** మండలంలో విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి గాలివాన వచ్చినా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతుండటంతో ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో కరెంట్ లేకపోవడంతో పిల్లలు ఉక్కపోతకు సతమతమవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా సమస్య పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.విద్యుత్ లైన్లు, స్తంభాలు, ఇతర పరికరాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ సరఫరా సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ఆటో డ్రైవర్లతో అవగాహన ర్యాలీ

**.సి ఐ. గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్**



**చింతూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆపరేషన్ త్రిసూల్ కార్యక్రమంలో భాగంగా చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగానే మంగళవారం సంత మార్కెట్ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటోల్లో పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించరాదని కోరారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్ నడప రాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించడకూడదని పేర్కొన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. మాట్లాడుతూ. మహిళల భద్రత గూర్చి అవగాహన కల్పించారు..పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ చక్రవర్తి , యస్ డి పి ఓ ఉదయ పావని ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అమ్మటం,కొనటం, సేవించడం నేరమని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయి వ్యాపారం చేస్తే దాని ద్వారా సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేస్తుందని సిఐ, ఎస్ఐ పేర్కొన్నారు. అలాగే ..మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్ ల తో ర్యాలీ సెంటర్ వరకు నిర్వహించారు . అనంతరం మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం.. గొల్లప్రోలు 6వ వార్డులో పనులకు శ్రీకారం

**కూటమి ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**



**గొల్లప్రోలు, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధి లోని 6వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరి బాబు పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్న ట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడ మే లక్ష్యంగా వార్డులోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రైనేజీ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇంచార్జ్ బసరాజు, తలారి శ్రీనివాస్, అక్కిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆర్ట్ పోటీల్లో సత్తా చాటిన చెన్నూరు విద్యార్థి



**చెన్నూరు,** జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆర్ట్ అండ్ డ్రాయింగ్ పోటీలలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉర్దూ, చెన్నూరు విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. స్థానిక చెన్నూరు టౌనుకు చెందిన షేక్ సిరాజుద్దీన్ కుమారుడు అల్లా బకాష్ 8వ తరగతి, జిల్లా స్థాయి పోటీలలో 3వ ర్యాంకు సాధించి, మూడవ బహుమతి కైవసం చేసుకున్నాడు. అతని చిత్రలేఖన ప్రతిభకు గుర్తింపు లభించడంతో ఆర్ట్ టీచరు వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థులు అతడిని ఘనంగా అభినందించారు.అంతేకాకుండా జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరచడంతో అక్టోబర్ 7వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి ఆర్ట్ పోటీలకు కూడా అల్లాబకాష్ ఎంపిక కావడం విశేషం.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి చెన్నూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# రామస్వామి గుడి కాలని పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ నామ్స్ పాటించని స్కూళ్లను సీజ్ చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ**



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలో నీ ప్రైవేట్ కార్పొట్ పాఠశాలల కు సరైనటువంటి బిల్డింగ్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్, శానిటేషన్ సర్టిఫికెట్లు లేకుండా. విద్యార్థుల దగ్గర విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలను చేస్తూ ఉన్న ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే చర్యలు తీసుకొని సీజ్ చేయాలని. (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని పెంగ్విన్ మాంటిసోరి స్కూల్ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు దాదాపుగా ఎన్నో సంవత్స రాల నుండి ఎలాంటి రికగ్నిషన్ లేకుండా బిల్డింగ్, ఫైర్, శానిటేషన్, సర్టిఫికెట్లు లేకుండా సరైనటువంటి ప్రభుత్వ నిబంధనలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగానే ఉన్న మా పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెబుతూ విచ్చలవిడిగా ప్రచారాలు నిర్వహిస్తూ. అధికారులకు లంచాలు ఇచ్చి. ఫేక్ సర్టిఫికెట్లు తో ప్రైవేట్ పాఠశాల నిర్వహించుకొని. విద్యార్థి విద్యార్థినుల దగ్గర విచ్చలవిడిగా జలగల్ల వాళ్ళ రక్తాన్ని పీడిస్తూ విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలను చేస్తూ ఉన్న మన గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి మండాల విద్యాశాఖ అధికారిల తక్షణమే విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలోన విద్యార్థులను కలుపుకొని అధికారుల కార్యాలయాలను నిరంతరం ముట్టడిస్తూనే ఉంటాం. ఈ కార్యక్రమంలో దేవేంద్ర చందు జ్ఞానేశ్వర్ వినయ్ వేణు ఆసిఫ్ పాల్గొనడం జరిగింది.

# ఆశావర్కర్స్ కు కనీస వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బీసీ ఇంద్రారెడ్డి గారికి వినతి పత్రం

**ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూఆశావర్కర్స్ కు కనీస వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బీసీ ఇంద్రారెడ్డి గారికి వినతి పత్రం**



**కోవెలకుంట్ల అక్టోబర్=06 ప్రజాజ్యోతి** ఆంధ్ర ప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 6న రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు మరియు మంత్రులకు వేతనాలు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా బనగాన పల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంత్రి వర్యులు వారి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి గారికి ఆశా వర్కర్స్ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్, జెవి సుబ్బయ్యలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి పనిభారం ఎక్కువైందని దానికి తగిన వేతనాలు పెంచాలని అలాగే వారిని పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని ,జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్స్ పోస్టులు భర్తీ చేయాలని, ఏఎన్ఎం ,జిఎన్ఎమ్ శిక్షణ పొందిన వారికి స్టాఫ్ నర్సులుగా తీసుకొని పర్మినెంట్ చేయాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అలాగే నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ, సరస్వతి, విజయలక్ష్మి ,మేరీ, విజయ,అరుణ ,లత మరియు ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 6న రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు మరియు మంత్రులకు వేతనాలు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంత్రి వర్యులు వారి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి గారికి ఆశా వర్కర్స్ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్, జెవి సుబ్బయ్యలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి పనిభారం ఎక్కువైందని దానికి తగిన వేతనాలు పెంచాలని అలాగే వారిని పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని ,జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్స్ పోస్టులు భర్తీ చేయాలని, ఏఎన్ఎం ,జిఎన్ఎమ్ శిక్షణ పొందిన వారికి స్టాఫ్ నర్సులుగా తీసుకొని పర్మినెంట్ చేయాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అలాగే నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ, సరస్వతి, విజయలక్ష్మి ,మేరీ, విజయ,అరుణ ,లత మరియు ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నందికొట్కూరు లో పేదలకు ఉచిత అల్పాహారం





**ప్రజా జ్యోతి నందికొట్కూరు** వృద్ధులు, వికలాంగులు, నిరుపేదల కోసం శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సేవా సమితి నిర్వాహకులు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. ఉదయం పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా అల్పాహారం అందిస్తున్నారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమంలో భాగంగా అవసరమైన వారికి ఆహారం అందిస్తూ మానవతా విలువలను చాటుతున్నారు. ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తున్నారు.అనంతరం రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా నందికొట్కూరుకు చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు సేవలందిస్తున్నారు. 2004 సంవత్సరం నుంచి నిరంతరంగా రక్తదానం చేస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఆయన రక్త గ్రూపు 'ఓ' పాజిటివ్ కాగా, ఇప్పటివరకు 24 సార్లు రక్తదానం చేశారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలుస్తున్నారు. రక్తం అవసరమైన వారి కోసం అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని దేశెట్టి శ్రీనివాసులు తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు 98493 14781 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చొప్పెల్ల గ్రామంలోని మంచినీటి ట్యాంక్ చుట్టూ ఉన్న తుప్పలను తొలగించాలి,ఎండీఓ,గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఏ. రాజు ఆదేశం



**ఆలమూరు, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న సురక్షిత మంచినీటి ట్యాంక్ చుట్టూ పెరిగిన తుప్పలను వెంటనే తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారి (ఎండీఓ), చొప్పెల్ల గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఏ. రాజు ఆదేశించారు. మంగళవారం మంచినీటి ట్యాంక్ పరిసరాలను పరిశీలించిన ఎండీఓ రాజు.. ట్యాంక్ ఆపరేటర్ సిద్ధాని లక్ష్మీనారాయణకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించాలంటే నీటి ట్యాంక్‌తో పాటు దాని పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ట్యాంక్ చుట్టూ పెరిగిన తుప్పలను వెంటనే నరికించి, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఎండీఓ వారి ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేసి ట్యాంక్ చుట్టూ ఉన్న తుప్పలను వెంటనే తొలగిస్తామని ట్యాంక్ ఆపరేటర్ లక్ష్మీనారాయణ తెలిపారు.

**మంచినీటి ట్యాంక్ 1.20 లక్షల లీటర్ల సామర్థ్యం**

చొప్పెల్ల గ్రామంలోని మంచినీటి ట్యాంక్ 1,20,000 లీటర్ల సామర్థ్యం కలిగి ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామంలో మొత్తం 286 గృహ కుళాయి కనెక్షన్లు, 55 పబ్లిక్ కుళాయి కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రతిరోజూ ఉదయం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రోజుకు మొత్తం నాలుగు గంటలపాటు ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు నీటి సరఫరా జరుగుతోందని వివరించారు.

## గ్రామ నాయకుడు సోముల లక్ష్మి నారాయణరెడ్డి ని పరామర్శించిన బీజ ఇందిరారెడ్డి



**కోవెలకుంట్ల:అక్టోబర్=06** ప్రజాజ్యోతి కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామానికి చెందిన శ్రీ సోముల లక్ష్మీనారాయణ రెడ్డి  బైక్ ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి  వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని దేవున్ని పార్థించారు

## గొల్లప్రోలులో ఎరువుల దుకాణాల్లో ఏజీ ఆడిట్ బృందం విస్తృత తనిఖీలు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం అగ్రికల్చర్ ఆడిట్ బృందం సభ్యులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.  గొల్లప్రోలు 'ప్రవంతి ఆగ్రో ఏజెన్సీస్' దుకాణాన్ని అధికారులు ఆకస్మికంగా సందర్శించి, అక్కడ విక్రయిస్తున్న ఎరువుల నిల్వలను, దానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు, నిబంధనల ప్రకారం విక్రయాలు సాగుతున్నాయా లేదా అనే అంశాలపై ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణం లోని స్టాక్ రిజిస్టర్లను, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను సరిపోల్చగా... రికార్డులు, భౌతిక స్టాక్ అంతా ఖచ్చితంగా సరిపోయినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ తనిఖీ బృందంలో ఏజీ ఆడిటర్ జి. శ్రీనివాసరావు, గొల్లప్రోలు మండల వ్యవసాయ అధికారి కే.వీ.వీ. సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** మంగళవారం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి హుండీలు  లెక్కింపు చేయగా, 68 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా రూ. 80,70,750/- లు మరియు బంగారము - 6 గ్రాముల 500 మిల్లి గ్రాములు, వెండి 00-750 -00గ్రాములు, భక్తులు సమర్పించినట్లు కార్యనిర్వాహణధికారి/ ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణధికారి/ ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కే. సుగుణమ్మ,  గుంతకల్లు సమూహ దేవాలయాల కార్యనిర్వ హణాధికారి శ్రీ మఠం మల్లికార్జున, సహాయ కార్యనిర్వాహణాధికారి  ఓ.వెంకటేశ్వరుడు, సూపరింటెండెంట్ లు వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఇతర ఆలయ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ వారు, పోలీసులు, గ్రామ ప్రజలు , శ్రీ వీరభద్ర సేవా సమితి బళ్లారి వారు, శ్రీ హనుమాన్ సేవాసమితి గుంతకల్ వారు, శ్రీ బాలాజీ సేవ సమితి కర్నూలు, నంద్యాల, గుంతకల్లు వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గొల్లప్రోలు వెటర్నరీ ఆస్పత్రి నూతన భవన ఏర్పాట్ల పరిశీలన



**గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు  శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల  భవనాన్ని తాత్కాలికంగా మార్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న భవనం ప్రమాదకరంగా మారడంతో, పశువుల వైద్య సేవలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగా, వెటర్నరీ ఆస్పత్రిని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి  కార్యాలయంలోని హౌసింగ్ ఆఫీస్ విభాగంలోనికి మార్చేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ నూతన ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతితో కలిసి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు  కడారి తమ్మయ్య నాయుడు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశువుల ప్రాణాలను రక్షించే వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడం వల్ల సిబ్బందికి, రైతులకు ఇబ్బందిగా మారిందని, అందుకే హౌసింగ్ కార్యాలయంలోకి తక్షణమే సేవలను మార్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో  కమిషనర్ దివిజ సంపతి, జనసేన పార్టీ సీనియర్ నాయ కుడు కడారి తమ్మయ్య  నాయుడు, జనసేన పార్టీ నాయకులు  తదితరులు  పాల్గొన్నారు.

# చింతూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని

**ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90)**

**జిల్లా అధ్యక్షులు. సోడె. ముత్తయ్య**



**కూనవరం అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** పోలవరం జిల్లా, కూనవరం మండలం, చిన్నార్కూర్ పంచాయితీ, పంద్రాజుపల్లి గ్రామ పరిధిలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోడె. ముత్తయ్య మాట్లాడుతు చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 6 పోలీస్ స్టేషన్లు, 2 పోలీస్ అవుట్ పోస్టులు ఉన్నాయి. ఈ డివిజన్ సుమారు 200 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో సుమారు 200నుంచి 300 వరకు క్రిమినల్ కేసులు నమోదవుతున్నాయి.

**ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు**

ఈ కేసులకు సంబంధించిన నిందితులు, సాక్షులు ప్రతి వాయిదాకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఘాట్ రోడ్డు మార్గం ద్వారా రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు వెళ్లాల్సి వస్తోంది.దీంతో గిరిజన ప్రజలపై తీవ్ర ప్రయాణ భారం, ఆర్థిక భారం పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరు కావడం ఎంతో కష్టంగా మారుతోంది.

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందని డిమాండ్**

పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవో ఎం ఎస్ నెంబర్ .406, హోమ్ ( కోర్ట్ ఏ ), తేదీ 27 జూన్ 1990 ప్రకారం 4--5 పోలీస్ స్టేషన్లకు ఒక ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90 పేర్కొంటుంది అదేవిధంగా, జి ఓ ఆర్ టి నెంబర్ 353, తేదీ 15 ఏప్రిల్ 2020 ద్వారా ఈ విధానాన్ని క్రమబద్ధీకరించినట్లు తెలిపింది. ఈ నిబంధనల ప్రకారం చింతూరు రెవెన్యూ డివిజన్‌కు కోర్టు ఏర్పాటుకు అర్హత ఉందని ఆదివాసి సంక్షేమ పరిషత్ పేర్కొంది.కొత్తగా ఏర్పడిన చింతూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు న్యాయ సేవలను పొందేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపింది.

**వెంటనే కోర్టు ఏర్పాటు చేయాలి**

ప్రజల అవసరాలను, ముఖ్యంగా గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి ప్రయాణ భారం, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు చింతూరు కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రభుత్వాన్ని, గౌరవ హైకోర్టును కోరింది. ఈ కార్యక్రమంలో  తుష్టి. రమేష్, ముచ్చిక. వెంకటేష్, మడివి. కామయ్య, బొడ్డు రమేష్, తుష్టి. భీమయ్య, ముచ్చిక. రాముడు, ముచ్చిక.చంద్రావు, శ్యామల. సూర్యం, కనితి రవి, కరక భైరమ్మ, బొడ్డు బుల్లెమ్మ, వంజం పుల్లయ్య,తుష్టి. భయమ్మ, శ్యామల లింగారావు, కుడియం లచ్చమ్మ, కట్టం భద్రమ్మ, శ్యామల రామిశెట్టి, ముచ్చిక ఝూన్సీ, బొడ్డు రత్తమ్మ, కరక కృష్ణవేణి,గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వరుణ యాగంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల





**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 6** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, రైతన్నలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు సాగు మరియు తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వరుణ యాగంలో భాగంగా  ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని శ్రీ మద్ది లేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ముఖ్యంగా రైతన్నలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడి, సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, నిండాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతులకు సాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందేలా ప్రకృతి సహకరించాలని తెలిపారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనీ వరుణయాగం పూజా కార్యక్రమం లో పాల్గొన్నాను అని తెలిపారు,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని, వరుణ దేవుడి కరుణతో రాష్ట్రం పచ్చని పంట పొలాలతో కళకళలాడాలని, రైతన్నల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# ప్రజల చెంతకే మెరుగైన వైద్యం

**బాపట్ల జిల్లాలో 21 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం**



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సంజీవని విధానంలో భాగంగా బాపట్ల జిల్లాలో 21 విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు మంగళవారం అందుబాటులోకి వచ్చాయి. కృష్ణా జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రారంభించారు. అనంతరం బాపట్ల జిల్లాకు సంబంధించిన 21 భవనాల శిలాఫలకాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ  బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ. ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. చిన్నపాటి అనారోగ్యాలు ముదిరి ప్రాణాంతక వ్యాధులుగా మారకుండా ముందస్తు వైద్య సేవలు అందించడమే సంజీవని విధానం ప్రధాన ఉద్దేశమన్నారు. మొబైల్ వైద్య సేవల ద్వారా వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సలను ప్రజలకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో 105 రకాల మందులు, 70 రకాల వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి నాణ్యమైన వైద్యం అందిస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ  మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవనాలను నిర్మించినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో భవనానికి రూ.36 లక్షల చొప్పున నిధులు కేటాయించి రూ.3.60 కోట్లతో 10 భవనాలు నిర్మించామన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద మరో 11 భవనాలను రూ.1.73 కోట్లతో పూర్తి చేసినట్లు వివరించారు. బాపట్ల నియోజకవర్గంలో 2, రేపల్లెలో 3, వేమూరులో 3, పర్చూరు నియోజకవర్గంలో 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్, సగర, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ దుంపల సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పద్మావతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సోమ్లా నాయక్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టుల భర్తీకి మంత్రి అచ్చెన్నాయుడికి వినతి

**ఆంగ్రూ పీజీ, పీహెచ్‌డీ పట్టభద్రుల డిమాండ్**



**బాపట్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని పీజీ, పీహెచ్‌డీ పట్టభద్రులు కోరారు. బాపట్ల వ్యవసాయ కళాశాలను సందర్శించిన మంత్రికి వారు వినతిపత్రం అందజేసి, దశాబ్దకాలంగా నియామకాలు లేక తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విశ్వవిద్యాలయంలో మంజూరైన 968 అధ్యాపక పోస్టుల్లో 439 ఖాళీగా ఉన్నాయని, 2016 తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ ముందుకు సాగలేదని తెలిపారు. ఏళ్లుగా ఉన్న ఖాళీలతో బోధన, పరిశోధన కార్యక్రమాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఆంగ్రూ నుంచి సుమారు 2,006 మంది పీజీ, 493 మంది పీహెచ్‌డీ పట్టాలు పొందారని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఉన్నత విద్య పూర్తి చేసిన యువ శాస్త్రవేత్తలు తమ పరిజ్ఞానం, పరిశోధన అనుభవాన్ని రాష్ట్రానికి అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ నియామకాలు లేక అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు.మారుతున్న వ్యవసాయ రంగానికి అనుగుణంగా కృత్రిమ మేధ, ప్రెసిషన్ అగ్రికల్చర్, క్లైమేట్-స్మార్ట్ అగ్రికల్చర్, డిజిటల్ సాంకేతికత, బయోటెక్నాలజీ వంటి అంశాలపై పరిశోధనలు, బోధన మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపక పోస్టుల భర్తీని కేవలం ఉద్యోగ నియామకంగా కాకుండా వ్యవసాయ విద్య, పరిశోధన, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరవేతతో ముడిపడిన అంశంగా పరిగణించాలని కోరారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను వెంటనే చేపట్టి, మంజూరైన ఖాళీలను కాలపరిమితిలో భర్తీ చేయాలని మంత్రి అచ్చెన్నాయుడిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని పట్టభద్రులు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు సకాలంలో ఉలవవిత్తనాలు అందజేయాలి

ఎ పి రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి.



**రాయచోటి అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** ఇటీవల కురిసిన వర్షాలతో ఉలవలు సాగు చేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నందున, రైతులకు సకాలంలో ఉలవ విత్తనాలు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు రంగారెడ్డి మదనపల్లెలోని జె డి కార్యాలయంలో వ్యవసాయ శాఖ జె డి ని కలిసి రైతుల సమస్యలను వివరించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షాలతో రైతులు ఉలవలు చల్లుకోవాలని ఆశిస్తున్నారని, అయితే ఈ ప్రాంతంలో ఉలవ విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రంగారెడ్డి జె డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జె డి సానుకూలంగా స్పందిస్తూ, గతంలో పంపిణీ చేసిన ఉలవ విత్తనాలు అవసరం లేనివారు తీసుకున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. అయినప్పటికి రైతులకు అవసరమైన మేరకు ఉలవ విత్తనాలను మళ్లీ తెప్పించి, కొరత లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఉలవలు అవసరంలేదనే ప్రచారం కేవలం అపోహ మాత్రమేనని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ఇతర ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలోని రైతులు ఉలవలను సాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాబట్టి రైతుల అవసరాన్ని గుర్తించి తగినంత ఉలవ విత్తనం అందించాలని కోరారు. రైతులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అవసరమున్న రైతులందరూ సంబంధిత సచివాలయం/వ్యవసాయ శాఖ కేంద్రాలను సంప్రదించి ఉలవ విత్తనాలను పొందాలని రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించినందుకు ప్రభుత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే కరువు ప్రభావిత 25 మండలాల్లో రైతులకు అవసరమైన సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. కరువు పరిస్థితుల కారణంగా పశువులకు మేతకొరత ఏర్పడిందని, పశువులకు గడ్డి, మేత అందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతులను, పశుపోషకులను ఆదుకోకపోతే రానున్న రోజుల్లో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని రంగారెడ్డి పేర్కొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళనకు ఏఐటీయూసీ సంఘీభావం

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి
సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి:
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళనకు ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంఘీభావం తెలిపారు. మంగళవారం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో సంవత్సరాల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను దశలవారీగా కాకుండా న్యాయమైన విధానంలో రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు వారికి పూర్తి వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ తదితర సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు మెడికల్ లీవ్, ఆరోగ్య సదుపాయాలు, కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డు, బదిలీ సౌకర్యం వంటి ప్రాథమిక ఉద్యోగ హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఉద్యోగి మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి తగిన పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించడంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని, ఉద్యోగులపై ఎటువంటి వేధింపులు లేదా ప్రతీకార చర్యలు తీసుకోకుండా సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూఎస్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓ, హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

ఏ ఐ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్




**గాలివీడు అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** విద్యార్థినితో అనుచితంగా వ్యవహరించారన్న ఆరోపణలపై విచారణ అనంతరం బయాలజీ ఉపాధ్యాయుడు జి. వెంకటేశ్వర్లును జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం సస్పెండ్ చేసిన నేపథ్యంలో, ఆయనకు మద్దతుగా వ్యవహరించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓ-1 పిల్లి నాగరాజు, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సుబ్రహ్మణ్యంపై కూడా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విచారణ ప్రారంభమైనప్పటి నుంచి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును రక్షించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. విచారణకు హాజరుకాకుండా ఆయనను సెలవుపై పంపించడం, మండల విద్యాశాఖ అధికారి హోదాలో ఉన్నప్పటికీ ఆదివారం సెలవు రోజున విద్యార్థిని తల్లి ఇంటికి వెళ్లి ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలకు ఎంఈఓ నాగరాజు పాల్పడ్డారని ఆరోపించారు. అలాగే విచారణను తప్పుదోవ పట్టించేలా ఉపాధ్యాయుడితో హెచ్‌ఎం చేతులు కలిపారని, ఆర్థిక వ్యవహారాలు నడిపారన్న ఆరోపణలు ఉన్నాయని లవకుమార్ పేర్కొన్నారు. వారిరువురి ఫోన్ పే లు పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు .అంతేగాక విద్యార్థిని తల్లి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ హెచ్‌ఎం పట్టించుకోలేదని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మద్యం సేవించి పాఠశాలకు వచ్చారన్న ఆరోపణలు, విద్యార్థినికి సందేశాలు, ఫోన్ కాల్స్ చేశారన్న ఆరోపణలు వెలువడినప్పటికీ అధికారులు సరైన సమయంలో చర్యలు తీసుకోకపోవడం వారి పనితీరుపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఎంఈఓ, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్‌హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, అరవింద్, నరసింహులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు గుర్తింపు.. బాధ్యతలకు భరోసా!

రాయచోటి మున్సిపాలిటీ లోని 33వ వార్డులో వైఎస్సార్‌సీపీ పదవులు
పొందిన వారికి గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ లోని 33వ వార్డు పాత గొల్లపల్లెలో వైఎస్సార్‌సీపీలో వివిధ హోదాలు, పదవులు పొందిన వారికి పార్టీ గుర్తింపు కార్డులను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ పదవులు పొందిన వారికి గుర్తింపు కార్డులు అందజేసి, వారి బాధ్యతలను గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు కేవలం గుర్తింపుకే కాకుండా పార్టీ అప్పగించిన బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. స్థానిక పార్టీ శ్రేణులు శ్రీకాంత్‌రెడ్డితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు రామాంజనేయులు, వీరనాగన్న, సురేంద్ర, మొహన్, పెద్ద ఆంజనేయులు, నాగేశ్వరి, లక్ష్మీదేవి, జీవిత, శివమ్మ, జ్యోతి, రమణమ్మ, శ్రీను, చిన్న ఆంజనేయులు, రెడ్డెయ్య, శివాంజి పెద్ద రెడ్డెయ్య,పీర్ బాష,నరేష్,లతీఫ్,మల్లికార్జున, కిషోర్, శివయ్యతదితరులు పాల్గొన్నారు

## గోదుల శ్రీనివాసురెడ్డిని పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి



**కోవెలకుంట్ల:అక్టోబర్=06 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలం కంపమళ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోధుల శ్రీనివాసులు రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కొంతకాలంగా కోమాలో ఉన్నారు. ప్రస్తుతం కోమా నుంచి కోలుకుని బయటికి వచ్చిన విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని శ్రీనివాసులు రెడ్డి గారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె: అక్టోబర్6,(ప్రజా జ్యోతి)** కోవెలకుంట్ల మండలంలోని కంపమళ్ల గ్రామానికి చెందిన శ్రీ సోముల లక్ష్మీనారాయణ రెడ్డి బైక్ ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీసీ ఇందిరారెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రస్తుతం తీసుకుంటున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం కొనసాగించాలని బీసీ ఇందిరారెడ్డి ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు

## కోన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెపి కు ఘనసత్కారం



**తాళ్లపూడి, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్** పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నాగమ్మ తల్లి ఆలయంలో ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐ వి ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఐ వి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి (కె పి) ని, ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. అమ్మవారి సన్నిధిలో శాలువా కప్పి, మెమెంటో అందజేసి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దాదాపు 2000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అమ్మవారి ప్రసాదం తీసుకుని భక్తులు సంతోషంగా వెళ్లారు. ఏకాదశి పర్వదినాన అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా చేస్తామని నిర్వాహకులు తెలిపారు

## కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు మృతి




**కంబదూరు అక్టోబర్: 6 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామంలో సోమవారం రాత్రి కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పరంధామ పొలంలో గొర్రెలను ఉంచి భోజనానికి ఇంటికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు మృతి చెందగా, మరో 30 గొర్రెలు గాయపడ్డాయి. సమాచారం అందుకున్న పశుసంవర్ధక శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన గొర్రెలకు పంచనామా నిర్వహించారు. గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు. ఈ ఘటనతో సుమారు రూ.1.60 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు పరంధామ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను కోరారు.

# లింగాలపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### 190 మందికి వైద్య పరీక్షలు.. 85 మందికి రక్త నమూనాల సేకరణ

### ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా మందుల పంపిణీ

### మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపిన డాక్టర్ సాత్విక

**ఎటపాక, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లింగాలపల్లి ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం భద్రాచలం డాక్టర్ ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 190 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 85 మందికి ఉచితంగా రక్త పరీక్షలు చేపట్టారు. ఈ శిబిరంలో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రేపాక సాత్విక, డాక్టర్ ఉదయ్ పాల్గొని రోగులను స్వయంగా పరీక్షించి, వారి అనారోగ్య సమస్యలకు అనుగుణంగా తగిన చికిత్సతో పాటు విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. పరీక్షల అనంతరం అవసరమైన






వారికి ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు. ముఖ్యంగా గ్రామీణ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక సమస్యలు, గర్భాశయ, రక్తహీనత వంటి అంశాలపై డాక్టర్ సాత్వికను సంప్రదించి చికిత్స పొందారు. గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ పరిసర గ్రామాల్లో ఇలాంటి శిబిరాలను నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రముఖులు రంబాల నాగేశ్వరరావు, మొల సతీష్, కందుల కిరణ్, మాలోత్ గోపి, సవలం రాము, పర్శిక రమేష్, రంగయ్య, అలవాల ప్రభాకర్, ఉదయ్ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా 'పోషణ్ మహోత్సవం'.. అంగన్‌వాడీ సిబ్బందిని సత్కరించిన బీజేపీ నాయకులు

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు దేవి నగరం లో గల 18వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం 'పోషణ్ మహోత్సవం' అత్యంత వైభవంగా నిర్వహించబడింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, అలాగే ఆయన 25 సంవత్సరాల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు జరిగే ఈ పోషణ్ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు.



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు, ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. పసిపిల్లల సమగ్ర వికాసానికి, గర్భిణులు, బాలింతలకు సరైన పోషకాహారం అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని వారు కొనియాడారు. సమాజంలో చిన్నారులను ఎంతో ప్రేమతో, ఓపికతో లాలిస్తూ బాధ్యతాయుతంగా సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది కృషి ఎనలేనిదని ప్రశంసించారు. దేశంలో మహిళలు, పిల్లల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అందరూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం, ఆయా కేంద్రాలలో నిరంతరం శ్రమిస్తూ, నిబద్ధతతో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను మరియు చిన్నారుల తల్లిదండ్రులను బీజేపీ నాయకులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మలిరెడ్డి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆదుమళ్ళ కళ్యాణ్, చీపూరి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు మేడసాని కామరాజు తదితర బీజేపీ నాయకులతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు , చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నివాసాల మధ్య మరో సెల్ టవర్ వద్దు గొల్లప్రోలులో రోడ్డెక్కిన మహిళలు!

### రేడియేషన్‌తో ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆందోళన

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు లో నివాస ప్రాంతాల మధ్య రెండో సెల్ టవర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జనసమ్మర్ధం ఉన్న ప్రాంతంలో ఈ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ మంగళవారం మహిళలు భారీ సంఖ్యలో రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఒక సెల్ టవర్ ఉండగా, దానికి కూతవేటు దూరంలోనే మరో కొత్త టవర్‌ను నిర్మించేందుకు ప్రయత్నాలు జరగడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ.. ఇప్పటికే ఉన్న ఒక టవర్ రేడియేషన్ ప్రభావంతో స్థానికులు కొంత ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు దాని పక్కనే మరో టవర్‌ను కూడా ఏర్పాటు చేస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వాపోయారు. ఈ టవర్ల నుండి వచ్చే నిరంతర రేడియేషన్ కారణంగా భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇళ్ల మధ్యలో టవర్లు ఉండటం వల్ల చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రేడియేషన్ వల్ల తలనొప్పి, నిద్రలేమి, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వారు భయాందోళనలు వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల్లో ఇటువంటి భారీ




కమ్యూనికేషన్ టవర్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు స్థానిక ప్రజల అభిప్రాయాలను, వారి సౌకర్యాలను పరిగణనలోకి తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. లాభాపేక్షతో ప్రైవేట్ కంపెనీలు చేస్తున్న ఈ పనుల వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తోందని మండిపడ్డారు. అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి ఈ నివాస ప్రాంతంలో చేపడుతున్న టవర్ నిర్మాణ పనులను శాశ్వతంగా నిలిపివేయాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని జనసాంద్రత లేని, దూరంగా ఉండే ఇతర ప్రాంతాలకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి ఈ నిర్మాణాన్ని ఆపాలని వారు కోరారు.

# మురళి గ్రామంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుక్ కీపర్ విధులు వ్యతిరేకిస్తున్న గ్రామ పొదుపు సమైక్య సంఘాలు

### :-పట్టించుకోని వెలుగు ఆఫీస్ ఏపీఎం

**కౌతాళం,అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే మురళి గ్రామంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుక్ కీపర్ విధులు నిర్వహిస్తున్న పట్టించుకోని మండల పొదుపు సంఘం అధికారులు సీసీలు ఏపిఎం మహిళా సమైక్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మరియు నిమ్మకు నీరెత్తినట్టు అవలంబిస్తున్న మండల ఎంపీడీవో పట్టించుకోవడంలేదని మురళి గ్రామ పొదుపు సంఘాల మహిళలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామం నందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్న (సువర్ణ సంగీత) వీరి పేర్ల మీద బుక్ కీపర్ గా పేరుకు మాత్రం వీళ్లే కానీ అక్కడ గ్రామంలో చూసి చూస్తూన్నట్టు వ్యవహరిస్తున్న మరియు పట్టించుకోని ఏపిఎం వెంకటస్వామి తలుపు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు పొదుపు గ్రూపు సంఘాలలోనే మహిళ సమైక్య మండల అధికారులు సీసీ వారు విధులు నిర్వహించే పాపాన పోలేదు అన్నీ తెలిసిన నాయకులకు భయపడి ఆ విషయం మరిచారు బుక్ కీపర్ నియమితులు కావాలంటే ఊరి కోడలు అయి ఉండాలి రూల్స్ సీసీలకు అధికారులకు తెలిసినా పట్టించుకోని మండల అధికారి లేరు మహిళ సమైక్య సంఘాల లో లుసుగులు ఉన్న




పట్టించుకోరు కావున మా గ్రామంలోనే 20 సమైక్య సంఘాలు ఉన్నాయి మా సమస్య ఇక్కడ తీరకపోతే సంఘాల తరఫున మా గ్రామ ప్రజల తరఫున జిల్లా అధికారులకి తెలియజేస్తాము అదేవిధంగా హెచ్ నూకయ్య పై కఠిన చర్యలు తీసుకోవాలని మురళి గ్రామ మహిళ సంఘాల సభ్యులు తెలియజేశారు.

## ఎన్టీఆర్ వైద్య సేవలపై జిల్లా సమన్వయ అధికారి ఆకస్మిక తనిఖీ







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మంగళవారం గుత్తిలోని మాతృశ్రీ హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఎన్టీఆర్ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ కె. గంగాధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలు తీరును పరిశీలించారు.ప్రతి డెలివరీ కేసును ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద నమోదు చేయాలని, అలాగే రోడ్డు ప్రమాద కేసులతో పాటు పథకం పరిధిలోకి వచ్చే అన్ని కేసులకు ఉచిత వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం చికిత్స పొందుతున్న అపెండిసైటిస్ రోగి లక్ష్మీనారాయణమ్మను పరామర్శించి, వైద్యం ఉచితంగా అందుతోందా? వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది సక్రమంగా సేవలు అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. రోగి సంతృప్తి వ్యక్తం చేయడంతో జిల్లా సమన్వయ అధికారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ మిత్ర బోయ బాబు, శశి కుమారి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు గుంతకల్లు పట్టణంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం, కసాపురం శివాలయంలో రాష్ట్రంలో విరివిరిగా వర్షాలు కురవాలని, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వరణ హోమం, వరుణ జపాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ఆలస్యమవ డంతో తాగునీరు, సాగునీటి విషయంలో ప్రజలు, రైతు లు ఎదుర్కొంటున్న ఇబ్బం దులు తొలగి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, సాగునీటి . వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి ప్రకృతి వైపరీత్యా లు లేకుండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి మఠం మల్లికార్జున, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిట్టా లోకేంద్రనాథ్, ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## కసాపురం శివాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం లో పాల్గొన్న మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలోని శివాలయంలో మంగళవారం వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా వరుణ యాగం నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి వరుణ దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వరుణ యాగంలో టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ పాల్గొని రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పంటలకు అవసరమైన వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపం టలు కళకళలాడాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పవన్ కళ్యాణ్ రంపచోడవరం పర్యటనను విజయవంతం చేయాలి

### 'అడవి బాట' కార్యక్రమానికి జనసేన శ్రేణులు భారీగా తరలిరావాలి

### ఎటపాక మండల జనసేన అధ్యక్షులు మారాసు గంగాధర్ పిలుపు



**ఎటపాక, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 8వ తేదీన చేపట్టనున్న రంపచోడవరం పర్యటనను విజయవంతం చేయాలని ఎటపాక జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్యం ప్రాంత సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు, గిరిజనుల సంక్షేమానికి భరోసా కల్పించేందుకు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా 'అడవి బాట' కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో జరిగే ఈ పర్యటన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలక మలుపు కానుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న తమ అధినేత పర్యటనకు అడుగడుగునా ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. ఎటపాక మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి, కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పనులపై వార్షిక సామాజిక తనిఖీ.



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 6.** పోదూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం19 వ విడత సామాజిక ప్రజా వేదిక మండల స్పెషల్ ఆఫీసర్ వి శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ ప్రజా వేదికలో పోదూరు మండలంలో 2025 ఏప్రిల్ 1 వ తేదీ నుండి 2026 జూన్ 30 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపైన, 2026 సెప్టెంబర్ 18నుండి అక్టోబర్ 5వరకూ జరిగిన ఉపాధి హామీ పనులపైన, సామాజిక తనిఖీ జరిపారు. జరిగింది. దీనిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు ఎన్ అర్ ఇ జి యస్ నుండి 648 పనులకు రూ. 7 కోట్ల 60 లక్షల 47వేల 024 రూపాయలు పంచాయతీ రాజ్ నుండి 69 పనులకు 2 కోట్ల 82 లక్షల 70 వేల 324 రూపాయలు ఖర్చు జరిగినట్లు గుర్తించారు. ఈ పనులపై ప్రొసీడింగ్ ఆఫీసర్ కె సి హెచ్ అప్పారావు రికార్డు కి వీరుద్ధముగా ఉన్న పనులు రికవరీ వ్రాశారు. ఎన్ అర్ ఇ జి యస్ నుండి రికవరీ :రూ.4529, రెక్టిఫికేషన్: 18వేల 451, ఫైన్ రూ.2000, పిఅర్ రికవరీ రూ.65155, ఎంక్వరీ 225870 రెక్టిఫికేషన్ 49747 విధించారు. ఈ సామాజిక తనిఖీలో పర్సనల్ హియరింగ్ కి డీఒ వో వి శ్రీలత,యస్ క్యూ సి ఓ బి కృష్ణ కుమారీ, అంబుడ్స్ మెన్ శ్రీ జి వి పి ఆదినారాయణ ,ఎంపీడీఓ శ్రీ బి.ఎస్ ఎల్ మంగకుమరి , యస్ అర్ పి కె. వెంకట రమణ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ గారు సోషల్ ఆడిట్ డి అర్ పి లు లు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుణుడి కరుణతో తెలుగు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూటమి ఆధ్వర్యంలో వరుణ యాగం



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ అక్టబర్ 06:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ సూచనతో హిందూపురంలో వేణుగోపాల స్వామి దేవాలయం నందు కూటమి పార్టీల నాయకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వరుణయాగం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని రైతులు ఆనందగా ఉండాలని కరువును జయించి జలకళ రావాలని ఆకాంక్షించారు రైతులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన శాసనసభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ కి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలషించారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో యాగం నిర్వహించారు.

## కొనేటమ్మ పల్లె గ్రామం లో పల్లె నిద్ర



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరుమండలంలోని కోనేటమ్మపల్లె గ్రామంలో ఎస్సై మణికంఠ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రాత్రి బస చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలు, పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులతో మాట్లాడారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంత వాతావరణం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## వైసీపీకి భారీ షాక్ టీడీపీలోకి చేరిన 50 కుటుంబాలు



**కాశినాయన (ప్రజా జ్యోతి ప్రతినిధి)** బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలం ఉప్పలూరు గ్రామంలో అధికార/ప్రతిపక్ష వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉప్పలూరు గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) లోకి చేరాయి. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి వెంకటరెడ్డిల సమక్షంలో గ్రామానికి చెందిన కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి సుబ్బారెడ్డి, గుండం నాగేంద్రరెడ్డి, రమణయ్య, కృష్ణారెడ్డి, రమణారెడ్డిలతో పాటు ఉప్పలూరు గ్రామ టీడీపీ నాయకులు పోల్‌రెడ్డి, పిరారెడ్డి, గురుప్రసాద్, పెద్ద గురయ్య, బాల పిరయ్య, గుర్రప్పుడు, రాములు, బలబుజ్జి, బాలకృష్ణ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైర్మన్ రేసులో గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేరు..!

**సామాజిక సేవకుడు.. వ్యాపారవేత్త.. వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.. ప్రజా సమస్యలపై నిరంతర స్పందన!**

**ప్రజా జ్యోతి నందికొట్కూరు** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నందికొట్కూరు పట్టణంలో రాజకీయ చర్చలు ఊపందుకుంటున్నాయి. వివిధ వర్గాల్లో మున్సిపాలిటీ చైర్మన్ పదవికి సంబంధించి పలువురి పేర్లు వినిపిస్తున్న నేపథ్యంలో సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త, మహర్షి వాల్మీకి బోయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేరు కూడా చర్చకు రావడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నందికొట్కూరు ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ తనవంతు కృషి చేస్తున్న వ్యక్తిగా గుజ్జుల గౌరీశ్వర నాయుడికి పరిచయం ఉందని ఆయనతో అనుబంధం ఉన్న వర్గాలు చెబుతున్నాయి. రైతులు, వ్యాపారులు, యువత, మహిళలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అంశాలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధానంతో ముందుకు సాగుతున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రజా జీవితంలో పదవుల కంటే ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించడం ముఖ్యమనే భావనతో గుజ్జుల గౌరీశ్వర నాయుడు ముందుకు సాగుతున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మున్సిపాలిటీ స్థాయిలో అవకాశం లభిస్తే తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, విద్య, వైద్యం, పచ్చదనం, పట్టణ మౌలిక వసతులు, మహిళలు--యువత సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.వ్యాపార రంగంలో తన అనుభవంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా ఉంటున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు, రైతులు, ఎరువులు--విత్తనాలు--పురుగుమందుల వ్యాపారులు, చిన్న వ్యాపారులు, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు ఆయనతో పరిచయం ఉన్న వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా.. అవి పరిష్కారమయ్యే వరకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం తన ప్రజా సేవా విధానంలో భాగంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నందికొట్కూరు పట్టణ రాజకీయాల్లో వివిధ వర్గాల కదలికలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్ తదితర అధికారిక అంశాలపై స్పష్టత వచ్చిన తర్వాతే తుది రాజకీయ సమీకరణాలు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి పలువురి పేర్లు చర్చకు వస్తుండగా, గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేరు కూడా




వినిపించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. గుజ్జుల గౌరీశ్వర నాయుడు మున్సిపల్ చైర్మన్ రేసులో అధికారికంగా అడుగు వేస్తారా..? ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారు..? అవకాశం లభిస్తే ఎలాంటి అభివృద్ధి, ప్రజా సేవా ప్రణాళికతో ముందుకు వస్తారు..? అన్నది రానున్న రోజుల్లో స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందన ద్వారా ప్రజలతో మమేకమవుతున్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేరు నందికొట్కూరు మున్సిపల్ రాజకీయ చర్చలో వినిపించడం మాత్రం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వైసీపీ మరియు వామపక్షాలు నిరాహార దీక్ష






**కౌతాళం అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం వైయస్సార్సీపీ మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం కరువు మండలంగా ప్రకటించాలని వైయస్సార్సీపి మరియు వామపక్షాల సిపిఎం మరియు రైతు కూలీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో రేపటి రోజు అనగా బుధవారం నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించబడుచున్నాము అని మంగళవారం రోజున వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసులో వైఎస్ఆర్సిపి మండల నాయకులు మరియు వామపక్షాలు మండల నాయకులు ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమ వివరాలు కౌతాళం కరువు మండలంగా ప్రకటించాలనీ. స్థలం డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ కౌతాళం కావున కౌతాళం మండలంలోని మండల నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సిపిఎం మండల నాయకులు గ్రామ నాయకులు మరియు రైతు కూలీ సంఘం మండల నాయకులు గ్రామ నాయకులు కౌతాళం మండలం రైతుల కూడా అభిమానులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాలను చచ్చేంతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# మద్దిలేటి స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోట్ల

### లోక కళ్యాణం కోసం వరుణ యాగం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**బేతంచెర్ల:అక్టోబర్6,(ప్రజా జ్యోతి)**దబేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన వరుణ యాగంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం, సహస్ర కలశాభిషేకం, మహాపూర్ణాహుతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మద్దిలేటి నరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు సాగునీరు పుష్కలంగా లభించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. లోక కళ్యాణం కోసం ఆలయంలో వరుణ యాగం నిర్వహించడం అభినందనీయమన్నారు. మద్దిలేటి స్వామివారి క్షేత్రం మరింత అభివృద్ధి చెంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ లోక కళ్యాణం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలనే సంకల్పంతో వరుణ యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయంలో లోక కళ్యాణం, భక్తుల సంక్షేమం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వరుణ యాగంలో భాగంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా కొలువుదీర్చి వేద మంత్రోచ్ఛారణల మధ్య యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సహస్ర కలశాభిషేకం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు లొడ్డ పద్మావతి, లొడ్డ రామమద్దయ్య, వారాల రాముడు , లొడ్డ శేఖర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ మోహన్ రెడ్డి ,10వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, బిజెపి కన్వీనర్ గాజుల రమేష్ బుక్కాపురం లక్ష్మన్న,చల్ల మద్దిలేటి, శ్రీకంటి మధు ,వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ యాక్టు కేసులపై ఈ నెల 21న ప్రత్యేక లోక్ అదాలత్

**- ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా న్యాయవాదులు సహకరించాలి**

**- జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక న్యాయస్థానం ఆవరణలో ఈ నెల 21న ఎస్.ఐ. యాక్టు కేసుల రాజీ కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న తెలిపారు.మంగళవారం పొందూరు లో స్థానిక న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వీలైనన్ని ఎక్కువ ఎస్.ఐ. యాక్టు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని జడ్జి కోరారు. కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ నిర్వహణ, ఎస్.ఐ. యాక్టు కేసుల రాజీకి సంబంధించిన అంశాలపై న్యాయవాదులు అడిగిన సందేహాలను జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న నివృత్తి చేశారు.కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.

# తాగునీటి చెరువును చెత్త డంపింగ్ యార్డుగా మార్చడం దారుణం

– తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

– చెత్తతో సంపద సృష్టించాల్సిన









**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్ 6:శ్రీ సత్య సాయి జిల్లా అంజి** కిరికెర ప్రాంతంలో తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్నట్లు పేర్కొంటున్న చెరువు పరిసరాల్లో భారీగా చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయిన దృశ్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు చెత్త సమస్యను సృష్టించడం కాదు---చెత్తను సంపదగా మార్చడం పంచాయతీ అధికారుల బాధ్యతన అని ఆయన పేర్కొన్నారు తడి చెత్తను కంపోస్టుగా పునర్వినియోగ పరచగల ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్‌కు ఇతర వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్‌కు పంపించాల్సిన సమయంలో వాటిని నీటి వనరుల సమీపంలో లేదా చెరువులో డంపింగ్ చేయడం జరిగితే అది ప్రజారోగ్యానికి భూగర్భజలాలకు జలచరాలకు మరియు మొత్తం పర్యావరణ వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.చట్టపరమైన బాధ్యతను గుర్తు చేశారు ప్రస్తుతం అమల్లో ఉన్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్ 2026 --రూల్ నెంబర్40 ప్రకారం గ్రామీణ స్థానిక సంస్థలు తమ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టి పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయి గ్రామ పంచాయతీ స్థాయిలో చెత్త సేకరణ వేరు చేయడం నిల్వ రవాణరీసైక్లింగ్‌కు పంపించడం పర్యావరణానికి నష్టం కలగకుండా నిర్వహించడం మరియు ఓపెన్ డంపింగ్ మరియు ఓపెన్ బర్నింగ్ జరగకుండా చూడటం వంటి బాధ్యతలు ఉన్నాయి. ప్రివెన్షన్ మరియు కంట్రోల్ యాక్ట్ 1974లోని సెక్షన్ 24 ప్రకారం కాలుష్యకర పదార్థాలు నీటి వనరులు భూమి తదితర ప్రాంతాల్లోకి చేరకుండా చూడాల్సిన నిబంధనలు ఉన్నాయి పరిస్థితులు వాస్తవంగా చట్ట ఉల్లంఘనగా నిర్ధారితమైతే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది ఇండియా కోర్ట్ ప్రభుత్వ శాఖ లేదా దాని అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి చట్టం ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే సెక్షన్ 48 కింద బాధ్యతను పరిశీలించవచ్చు అయితే సంబంధిత అధికారి తనకు తెలియదని లేదా తగిన జాగ్రత్తలు తీసుకున్నాడని నిరూపించుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది కాబట్టి వ్యక్తిగత అధికారిపై ముందుగానే నేరారోపణ చేయకుండా స్వతంత్ర విచారణ ద్వారా బాధ్యత నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నాము ఇండియన్ కోడ్ ఆఫ్ బై ఈ కోర్ట్స్ ఇండియా ప్లస్ వన్ అదేవిధంగా ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986లోని సెక్షన్7 మరియు 15 తదితర నిబంధనలు అలాగే అమల్లో ఉన్న వ్యర్థ నిర్వహణ నియమాలను అధికారులు పరిశీలించాలి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి వనరుల సమీపంలో పేరుకుపోతే నీటి నాణ్యత దెబ్బతినే ప్రమాదం భూగర్భజల కాలుష్యం దోమలు ఈగలు క్రిమికీటకాల పెరుగుదల అంటువ్యాధుల ప్రమాదం పశువులు పక్షులు జలచరాలకు హాని ప్లాస్టిక్ ముక్కలు ఆహార గొలుసులోకి వెళ్లే ప్రమాదం దుర్వాసన వాయు కాలుష్యం వ్యవసాయ భూములపై ప్రతికూల ప్రభావం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు చెత్తతో సంపదగా మార్చాలి పంచాయతీ అధికారులు చెత్తను కేవలం పారవేయాల్సిన పదార్థంగా చూడకుండా సంపదగా చూడాలని ఆయన సూచించారు తడి చెత్త కంపోస్టు సేంద్రియ ఎరువు ప్లాస్టిక్ రీసైక్లింగ్ పునర్వినియోగ పదార్థాలు రికవరీ మిగిలిన వ్యర్థాలు శాస్త్రీయ పద్ధతిలో సురక్షిత నిర్వహణ అనే విధానాన్ని గ్రామంలో అమలు చేయాలని కోరారు అధికారులకు మా ప్రధాన డిమాండ్లు చెరువు పరిసరాల్లో డంపింగ్ జరిగిందా లేదా వెంటనే స్వతంత్ర విచారణ జరపాలి చెత్త డంపింగ్‌ను తక్షణమే నిలిపివేయాలి ఇప్పటికే పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్‌ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలి చెరువు నీరు పరిసర భూగర్భజలాల నీటి నమూనాలను పరీక్షించాలి గ్రామంలో తడి పొడి ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే వ్యవస్థ ఏర్పాటు చేయాలి.పంచాయతీ పరిధిలో వ్యర్థాల వేర్పాటు--రీసైక్లింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి చెత్తతో సంపద సృష్టించే కంపోస్టింగ్ రీసైక్లింగ్ విధానాలను అమలు చేయాలి ప్రజలకు తాగునీరు అందించే నీటి వనరుల చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలి నిబంధనలకు విరుద్ధంగా చెత్త డంపింగ్ జరిగిందని విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి సంబంధిత పంచాయతీ కార్యదర్శి సెక్రటరీ ఉన్నతాధికారులు జిల్లా అధికారులు కాలుష్య నియంత్రణ మండలి ఈ విషయంపై తక్షణం స్పందించాలి. “నీరు ఉంటేనే జీవితం---నీటి వనరులను చెత్త కుప్పలుగా మార్చడం అంటే భవిష్యత్ తరాల జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టడమే పంచాయతీ అధికారులు చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చాలి అని నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చరల్ నేచర్ నేచురల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. చట్టపరమైన ఆధారం స్లైడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రస్తుతం గ్రామీణ స్థానిక సంస్థలకు కూడా వర్తిస్తున్నాయి ఇవి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. పరిస్థితులను సరిదిద్దని పక్షంలో పై సెక్షన్ల ప్రకారం కోర్టులో సమాధానం చెప్పాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు

## శ్రీ ఉరుకుంద ఈరన్న సన్నిధిలో వరుణ యాగంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జీ రాఘువేంద్ర రెడ్డి కౌతాళం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు







**కౌతాళం,అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** మంగళవారం రోజున కౌతాళం మండలం నందు ప్రసిద్ధి గాంచిన క్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం నందు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వరుణ యాగం నిర్వహించి ఆలయం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి,వేదమంత్రాలు,పూజలు చెయ్యడం జరిగినది.ఈ సందర్భంగా ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం వలన అన్నదాతలు నష్టపోతున్నారని తెలుగు రాష్ట్రాలలో వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతన్నల పాడిపంటలతో ప్రజలు, భక్తులు, యాత్రికులు సుఖజీవనం కొనసాగించాలని,కరువు పరిస్థితులు రాకుండా ఉండాలని మరియు రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వరుణ యాగాం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో మండల కూటమి నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు, టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్,యువ నాయకులు సతీష్ నాయుడు, బదినేహాల్ సొసైటీ చైర్మన్ బోయ మారెప్ప,సొద్రి బసవరాజు, రామలింగ అన్న,కురువ వీరేష్, ఉరుకుంద అయ్యప్ప, చిరంజీవి, మహాదేవ, ఉసేని, రైతు సంఘం అధ్యక్షులు గిరి, ముకన్న, రమేష్, గిడ్డయ్య, పోతులయ్య, భీమన్న, సులేకేరి ఈరన్న, రాము, గంగాధర్, శ్రీధర్, పూజారి, సిద్దయ్య, నరసింహులు, నభిసాబ్, సబ్బీర్ మొదలగు ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

# యర్రవరంలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ భూమిపూజ

--రూ.7 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



**కాకినాడ జిల్లా అక్టోబర్ 06(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ భూమిపూజ చేశారు. కొత్త యర్రవరం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే సత్యప్రభకు స్థానిక నాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు స్వాగతం పలికారు. అనంతరం కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా సమస్యాత్మకంగా ఉన్న రోడ్లను పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామరాజు వర్మ, మండల టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, జనసేన మండల కార్యదర్శి గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని, అవసరాల సూర్యప్రకాశరావు, వైబోగుల సుబ్బారావు, కోరుకొండ నూకరాజు, మాగావు వీరబాబు, బందారు సూరిబాబు, కూరాకుల రాజా, వనుం మంగ, పలివెల శ్రీనివాస్, జిగటాపు సూరిబాబు, పలివెల వెంకటేష్, నూకతాటి ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు - సూరంపేట రైల్వే బ్రిడ్జ్ భూసేకరణపై రైతులతో కాకినాడ ఆర్డీవో సమావేశం



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మరియు సూరంపేట గ్రామాల మధ్య ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలపై కాకినాడ ఆర్డీవో గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రిడ్జ్ నిర్మాణానికి సేకరించాల్సిన భూములు, వాటికి సంబంధించిన ప్రతిపాదనలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో గొల్లప్రోలు తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంతో గొల్లప్రోలు, సూరంపేట మధ్య రాకపోకల ఇబ్బందులు తొలగిపోతాయని అధికారులు పేర్కొన్నారు.

## చికెన్, మటన్ దుకాణాల నందు ప్లాస్టిక్ రైడ్ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలో సింగిల్ యూత్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అధికారుల తో కలిసి మంగళవారం పట్టణంలోని ధర్మవరం గేట్ నుండి మస్తాన్ పేట మరియు ఆలూరు రోడ్డు, బీరప్ప గుడి సర్కిల్, కొత్త బస్టాండ్ ఏరియా వరకు ఉన్న చికెన్, మటన్ దుకాణాల నందు ప్లాస్టిక్ రైడ్ నిర్వహించి కొన్ని దుకాణాల నందు ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ సీజ్ చేసి, ఇంకా పై సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా మరియు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం దుకాణాల నందు బ్లీచింగ్ పౌడర్ చెల్లించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లని దుకాణదారులకు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, భాష, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో అక్టోబర్ 14 నుంచి 16 వరకు విరామ బైబిల్ పాఠశాల



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు బస్టాండ్ సమీపంలో ఉన్న బేతేలు ఆరాధన మందిరంలో అక్టోబర్ 14 నుంచి 16వ తేదీ వరకు విరామ బైబిల్ పాఠశాల నిర్వహించనున్నట్లు దైవ సేవకులు పి.జె. తిమోతి తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అభినయ గీతాలు, చిత్రలేఖనం, పప్పెట్ షో, కథల ద్వారా క్రీస్తు ప్రేమ, బైబిల్ బోధనలను వివరించనున్నట్లు పేర్కొన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు వేర్వేరు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల నుంచి చిన్నారులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## గుంతకల్లు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి ఒక మనిషి ప్రాణం బలి..

మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తగరం రామాంజనేయులు డిమాండ్



**గుంతకల్లు అక్టోబర్ ఆరు (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని మంగళవారం సాయంకాలం అజంతా సర్కిల్‌లో అభివృద్ధి పనుల పేరుతో నిర్మించిన శిలాఫలక గోడ కూలిపోయి రోడ్డుపై ఉన్న వ్యక్తిపై పడటంతో ఆయన మృతి చెందడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు చూస్తే నిర్మాణ నాణ్యత, గోడ భద్రత, నిబంధనల పాటింపు, అధికారుల పర్యవేక్షణ లో పాలు వుండడం అధికారుల బాద్యతా రాహిత్యం వలన ఒకనిండు ప్రాణం పోయింది. జిల్లా కలెక్టర్ స్పందించి కమీషనర్ పై మరియు. అధికారులు పై చర్యలు తీసుకోవలసిందిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు డిమాండ్ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని తాసిల్దార్ కు ఏపీయూడబ్ల్యూజే వినతి



**గుంతకల్లు, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూ జే తరఫున తహసీల్దార్ పుణ్యవతి కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటరాముడు మాట్లాడుతూ గుంతకల్లు ప్రాంతంలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అయితే అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులకు సొంత నివాస స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గుంతకల్లులో విధులు నిర్వహిస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యను సానుకూలంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని తహసీల్దార్‌ను ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర రిపోర్టర్ గుడిసి చిన్న, ప్రజా జ్యోతి రిపోర్టర్ ఆనంద్ బాబు, సిగ్నెట్ న్యూస్ పేపర్ రిపోర్టర్ రాజేష్, ప్రజా టీవీ రిపోర్టర్ రామచంద్ర అనంత న్యూస్ రిపోర్టర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ చైర్మన్ భీమన్నకు జర్నలిస్టుల శుభాకాంక్షలు



**నందవరం, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** నందవరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యా కమిటీ చైర్మన్‌గా రెండోసారి ఎన్నికైన సి. భీమన్నను జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తోటి పాత్రికేయుడు సి. భీమన్న రెండోసారి విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు, కృషిని గుర్తించి మరోసారి చైర్మన్‌గా ఎన్నుకున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి. భీమన్న, పార్థు, ఎర్రన్న, అరవింద్ గౌడ్, రాజు, ఈరన్న, రుక్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**– మెట్టెక్కివలసలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం మెట్టెక్కివలస లో 10 వ వార్డు లో వినాయక నవరాత్రులు సందర్భంగా భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయక పూజా మందిర్ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ అన్నిదానాలలో కన్నా అన్నదానం మిన్న అనే ఉద్దేశ్యంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు.

## పోరుమామిళ్లలో 'సేవా సంకల్ప అభియాన్' వైద్య శిబిరం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల సచివాలయం-2 వద్ద 'సేవా సంకల్ప అభియాన్' ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి భార్గవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ కడప జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి, బద్వేలు నియోజకవర్గ కన్వీనర్ మున్నెల్లి చిన్న గురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న గురయ్య మాట్లాడుతూ.. ప్రధాని మోదీ జన్మదినం వేళ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న మోదీ సేవలను కొనియాడారు. కరోనా వంటి విపత్కర సమయాల్లో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వైద్యులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కడప జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వంకదారి జయరామ్, బీజేపీ యువ నాయకుడు భరత్, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## భాకరాపేట చిన్నకేశంపల్లె ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలి: డివైఎఫ్ఐ డిమాండ్



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** బద్వేలు పట్టణంలోని భాకరాపేట నుండి చిన్నకేశంపల్లెకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు భాకరాపేట దళితవాడలో పర్యటించి, స్థానిక రహదారి దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్ మాట్లాడుతూ.. భాకరాపేట – –చిన్నకేశంపల్లె ప్రధాన రహదారి గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైందని విమర్శించారు. ఈ రహదారి దుస్థితి వల్ల ద్విచక్ర వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు మరియు స్థానిక ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో ఈ గుంతలలో నీరు చేరి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు దళిత కాలనీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. దళిత కాలనీల సమగ్ర అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని భాకరాపేట చిన్నకేశంపల్లె రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు విజయ్, అరుణ్, చైతన్య, సన్నీ, నిహార, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెదపళ్ల గ్రామ ఊరుమ్మడి చెరువుకు కాలువ నీరు విడుదల చేసిన కూటమి నాయకులు



**ఆలమూరు అక్టోబర్ 6(ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామంలో కూటమి నాయకులు ఊరుమ్మడి చెరువు శుభ్రంచేసి మెరక దిబ్బలను తొలగించి చెరువు చుట్టూ గట్టును అభివృద్ధి చేశారు. అంతేకాకుండా నాయకులు అందరూ కలిసి జొన్నాడ-వెదురుమూడి ప్రధాన పంట కాలువ నుండి కాలువ నీరును విడుదల చేశారు. చింతలూరు సెంటర్ నుండి బోదె తవ్వడం పనులు పూర్తి చేయడంతో నాలుగు దశాబ్దాలుగా ఉన్న సమస్య పరిష్కారమైందని కూటమి నాయకులు తెలియజేశారు. చెరువుకు నీరు చేరడంతో భూగర్భ జలాల స్థిరీకరణకు అవకాశం ఏర్పడడంతో పాటు మత్స్యకారులకు, పంచాయితీకి ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీరు లేక గొర్రెలకు మేతగా వరి పంట!

### రూ.50 వేల అప్పు పెట్టుబడి..

### కళ్లముందే పంటను పశువులకు మేతగా వేస్తున్న రైతు దీనస్థితి!



**నందవరం, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):** పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు అందకపోవడంతో రైతు కళ్లముందే తన పంటను గొర్రెలకు మేతగా వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత రైతులను ఎంతటి నష్టాల్లోకి నెడుతున్నాయో వివరాల్లోకెళితే నందవరం మండలం చిన్నకొత్తిలి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన కళ్లకు క కనబడుతోంది. చిన్నకొత్తిలి గ్రామానికి చెందిన రైతు కల్లు ఈరన్న తనకున్న రెండు ఎకరాల పొలంలో వరి సాగు చేశారు. పంట సాగు కోసం సుమారు రూ.50 వేల వరకు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. పంట చేతికొచ్చే దశలో సాగునీరు అందకపోవడంతో వరి పంట క్రమంగా ఎండిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా పంటకు అవసరమైన నీరు అందకపోవడంతో చివరకు పంటను కోసి ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి లేకపోయింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎండిపోయిన వరి పంటను గొర్రెలకు మేతగా వేయాల్సి వచ్చిందని రైతు ఈరన్న ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి పెట్టిన పెట్టుబడి పోయింది. పంట కూడా దక్కలేదు రెండు ఎకరాల్లో పంట సాగు చేసి మంచి దిగుబడి వస్తుందని ఆశించిన రైతుకు చివరకు తీవ్ర నిరాశే మిగిలింది. పెట్టుబడి కోసం చేసిన అప్పు తీర్చడం ఎలా అని రైతు ఆవేదన చెందుతున్నారు. పంటను కళ్లముందే పశువులకు మేతగా వేస్తున్న దృశ్యం రైతు పరిస్థితికి అద్దం పడుతోంది. సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడం, వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. పంటలను కాపాడుకునేందుకు అవసరమైన సమయంలో సాగునీరు అందించాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## దిక్కులేని వ్యక్తికి దిక్కుగా.. అల్-ఇమ్దాద్ మానవతా చేయూత

**–ఎవరూ పట్టించుకోలేదు.. అల్-ఇమ్దాద్ అండగా నిలిచింది!**



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్ 6:** సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: అనారోగ్యంతో మూడు రోజులుగా రోడ్డుపైనే దీనస్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి అల్-ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవతా చేయూత అందించారు. ఎవరూ పట్టించుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వ్యక్తిని గుర్తించిన స్థానికులు ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వెంటనే స్పందించారు కిరికేర పంచాయతీ పరిధిలోని వినాయక్ నగర్ సమీపంలో ఓ వ్యక్తి అనారోగ్యంతో రోడ్డుపై పడి ఉన్నాడన్న సమాచారంతో ట్రస్ట్ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. అతడి పరిస్థితిని పరిశీలించి ముందుగా స్నానం చేయించి శుభ్రపరిచారు అనంతరం అవసరమైన సహాయం అందించి మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్. అమన్ ఆసుపత్రి వైద్యులను కలిసి వ్యక్తి పరిస్థితిని వివరించారు. అతడికి అవసరమైన వైద్యం అందించాలని కోరారు వైద్యుల సూచనల మేరకు తదుపరి అవసరమైన సహాయాన్ని అందిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా అమన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమన్నారు. వ్యక్తి ఎవరు ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయాల కంటే ఆ సమయంలో అతడికి సహాయం అవసరమా లేదా అన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. మన కళ్లముందు ఎవరైనా ఆపదలో ఉంటే చూస్తూ వెళ్లిపోకుండా కనీసం సంబంధిత సేవా సంస్థలు అధికారులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు రోడ్డుపై అనారోగ్యంతో అనాథగా లేదా ఎలాంటి సహాయం లేకుండా ఉన్న వ్యక్తులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించాలని అల్-ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. సమాచారం అందిన వెంటనే పరిస్థితిని బట్టి అవసరమైన సహాయం అందించేందుకు ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం దానం కాదు మనిషిగా మన బాధ్యత అనే సందేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం డి ఎస్ అమన్ క్యాషియర్ అర్ఫాత్ అంబులెన్స్ రమణ సుల్తాన్ ఫయాజ్ అబూబకర్ తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**– అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనం,స్వర్ణ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో వాసుదేవరావు**

**– పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచనలు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలంలోని బాణం, లోలుగు గ్రామాల్లో స్వర్ణ సచివాలయాలను ,దల్లిపేట గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాన్ని, పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సంద ర్భంగా పలు రికార్డులను అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యా యులు, అంగన్వాడీ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. పిల్లల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని ఆయన పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ,పోష్టికారాహారం తోనే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

## పెనికేరులో 18 మంది గర్భిణులకు ఈదర చిన్నబాబు ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు.



**ఆలమూరు, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు ఈదర చిన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం 18 మంది గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గర్భిణులను సొంత ఆడపడుచులుగా భావిస్తూ సంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించి, వారి ఆరోగ్యం, సుఖప్రసవం కోసం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గర్భిణులకు చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, పూలు తదితర సాంప్రదాయ వస్తువులను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారిని ఆత్మీయంగా ఆశీర్వదిస్తూ తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఈదర చిన్నబాబు మాట్లాడుతూ గర్భధారణ సమయంలో మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వైద్యుల సూచనల మేరకు పౌష్టికాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గర్భిణుల ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, పోషకాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గర్భిణులకు అవసరమైన వైద్య సలహాలు, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని చిన్నబాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. గర్భిణుల సంక్షేమం, తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలి





**రైతన్నల జీవితాల్లో సుభిక్షం వెల్లివిరియాలి: ఎమ్మెల్యే కోట్ల**

**బేతంచర్ల:అక్టోబర్6(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రైతన్నల జీవితాల్లో సుభిక్షం వెల్లివిరియాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వరుణ యాగంలో భాగంగా బేతంచర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. రైతులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడి, సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని పేర్కొన్న కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, రైతులకు సాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందేలా ప్రకృతి సహకరించాలని కోరుకున్నారు.వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, రాష్ట్ర సౌభాగ్యం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు, ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.వరుణ దేవుడి కరుణతో రాష్ట్రం పచ్చని పంట పొలాలతో కళకళలాడాలని, రైతన్నల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకాంక్షించారు.

# మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్ రాజశేఖర్

**అభినందించిన వివేకానంద సేవా సమితి సభ్యులు**




**కాకినాడ జిల్లా అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని నిరూపిస్తూ జర్నలిస్ట్ రాజశేఖర్ రక్తదానం చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏలేశ్వరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గెద్దనాపల్లి గ్రామానికి చెందిన శాంతి కుమారి అనే రోగికి అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావుకు సమాచారం అందించడంతో, ఆయన వెంటనే స్పందించి రక్తదాత కోసం ప్రయత్నించారు. ఈ సమాచారాన్ని ఏలేశ్వరం వివేకానంద సేవా సమితి పట్టణ ఇంచార్జ్ పెండ్యాల రాజు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి రక్తదాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సమాచారం అందుకున్న జర్నలిస్ట్ రాజశేఖర్ వెంటనే స్పందించి ఆలస్యం చేయకుండా ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి శాంతి కుమారి చికిత్సకు తన వంతు సహాయాన్ని అందించారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేయడంతో రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం అనంతరం జర్నలిస్ట్ రాజశేఖర్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత సహాయం చేయాలని, ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన సమయంలో స్పందించిన జర్నలిస్ట్ రాజశేఖర్‌ను వివేకానంద సేవా సమితి సభ్యులు, పలువురు అభినందించారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు జుత్తుల శ్రీను, వంగలపూడి హరీష్ బాబు, పోలీస్ కానిస్టేబుల్ రాజబాబు, సూర్యచంద్ర ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి అండ

**-ఎమ్మెల్యే సత్యప్రభ**

**--27 మందికి రూ.14.24 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.14,24,274 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. తీవ్రమైన అనారోగ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఊరట కల్పిస్తోందని సత్యప్రభ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సీఎం సహాయనిధి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులకు సకాలంలో సహాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, యిటంశెట్టి భాస్కరబాబు, అన్నవరం టీడీపీ నాయకులు బొమ్మిడి సత్తిబాబు, మెరపల నర్సయ్య, రాజాల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను, చింతలూరు టీడీపీ నాయకులు పొలినాటి భగవాన్, తూము కొండబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మదినే దొరబాబు, కోలా ధనబాబు, తటవర్తి సుబ్బారావు, జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుర్రా వాసు, కేలంగి జన, కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిరాజుపల్లెలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** బద్వేలు మండల పరిధిలోని ఎత్తిరాజుపల్లె గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ పూర్తి చేసుకున్న రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'మీ భూమి -- మీ హక్కు' నినాదంతో పారదర్శకంగా రీ-సర్వే నిర్వహిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పాసుపుస్తకాలపై రాజకీయ నాయకుల చిత్రాలను ముద్రించి వ్యవస్థను రాజకీయం చేశారని విమర్శించారు. దానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి భూ వివాదాలు లేకుండా, శాశ్వత పరిష్కారాల దిశగా రీ-సర్వే చేపట్టి అధికారిక రాజముద్రతో పుస్తకాలను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ఈ రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై రైతులకు స్పష్టత వస్తుందని, తద్వారా బ్యాంకు రుణాలు, పంట బీమా వంటి ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని ఆయన వివరించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ఆయన, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేలు రెవెన్యూ అధికారులు, కూటమి అనుబంధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి పలు కీలక తీర్మానాలు




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గొల్లపూడి బీసీ భవన్‌లో మంగళవారం చైర్మన్ నందం అబద్దయ్య అధ్యక్షతన 5వ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత కళాకారుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక తీర్మానాలు చేసినట్లు కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ తెలిపారు. గతంలో జరిగిన 3వ బోర్డు సమావేశంలో సాధారణ మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని తీర్మానించగా, 4వ బోర్డు సమావేశంలో చేనేత కళాకారులకు 'నేతన్న సేవ' పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను కూటమి ప్రభుత్వం ఆమోదించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితమ్మలకు బోర్డు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 50 సంవత్సరాలు దాటిన ప్రతి చేనేత కులస్తుడికి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని, అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా జీవో నంబర్ 174ను రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు జయకృష్ణ తెలిపారు.

## వ్యవసాయ సహాయకులకు శిక్షణ

**- పంటకోత ప్రయోగాలపై వ్యవసాయ సహాయకులకు శిక్షణ**

**- ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా రవాణా వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచన**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో మంగళవారం గ్రామ వ్యవసాయ సహాయకులకు పంటకోత ప్రయోగాలు (సి.సి.ఈ), దిగుబడుల నమోదు ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంటల దిగుబడులను కచ్చితంగా అంచనా వేసేందుకు చేపట్టాల్సిన పంటకోత ప్రయోగాల విధానం, వివరాల నమోదు తదితర అంశాలపై వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస్ బాబు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణా వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. వెంకటేష్, డీఎస్ఓ బాలచందర్, ఏఎస్ఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## గురుజాలలో ఘనంగా వరుణ యాగం




**నందవరం, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి ):**ఈ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నందవరం మండలం గురుజాల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం వరుణ యాగం, వరుణ జపం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఈఓ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు హంప స్వామి నేతృత్వంలో వేద పండితులు ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు మంత్రోచ్ఛారణల మధ్య వరుణ యాగం, హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనంలో నాణ్యతా లోపాలం

**ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డులో పడకల కొరత**

**నర్సుల నిర్లక్ష్యంపై సూపరింటెండెంట్ కి దివ్యాంగుల హక్కుల సాధన సమితి ఫిర్యాదు**



**గుంతకల్లు అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డులో ప్రస్తుతం రోగుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా పడకలు లేకపోవ డంతో చిన్నపిల్లలు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అవసరానికి అనుగుణంగా అదనపు పడకలు ఏర్పాటు చేయాలని అలాగే కొంతమంది నర్సులు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై తగిన విచారణ జరిపి, బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ కి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా రోగులకు అందిస్తున్న భోజనం సక్రమంగా వండకపోవడం, నాణ్యత లేకపోవడం వల్ల భోజనం వృథాగా పోతున్నట్లు ఈ విషయాన్ని కూడా పరిశీలించి, రోగులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లు పద్మ సూపరింటెండెంట్ కి విజ్ఞప్తి చేశారు.

# వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు






**మాకు న్యాయం కావాలి**

**చింతూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజు పూసం** ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా, చింతూరు ఐ టి డి ఏ ఎదురుగా వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో కాంట్రాక్ట్ పద్ధతి పై పనిచేస్తున్న సిబ్బంది అలాగే 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో పని చేస్తున్న సిబ్బంది దాదాపుగా 100 మంది సభ్యులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది

**వీరి ప్రధాన డిమాండ్స్**

1)కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

2) అప్పటి వరకు వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలి

ఇంకా అనేక రకాల న్యాయమైన డిమాండ్లు తో నిరహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు, ఐదు సార్లు ప్రభుత్వం తో చర్చలు జరిపినప్పటికీ సానుకూలంగా స్పందన రాకపోవడం వలన తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సిన అవసరం వచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్ష వలన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన చికిత్స అందక చాలామంది వృద్ధులు రోగులు ఇబ్బందికి గురైనారు విషయం తెలుసుకున్న అడిషనల్ డిఎంహెచ్వో కృష్ణ చైతన్య వారితో మాట్లాడి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీఇవ్వడం జరిగింది ఏది ఏమైనా మీరు సమస్యలను వెంటనే ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏజెన్సీ ప్రజలు కోరుకుంటున్నారు ఇదే విధంగా నిరాహార దీక్షలు కొనసాగితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లపై పని భారం ఎక్కువవుతుంది ఏజెన్సీలోని గిరిజనులకు సరైన వైద్య సదుపాయం కష్టతరంగా మారుతుంది కార్యక్రమంలో నాలుగు మండలాల కాంట్రాక్టు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## జోగి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై... జి. కొండూరు మండల నాయకుల, కార్యకర్తల సమావేశం.....!!

**జి.కొండూరు :(అక్టోబర్ 06,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరులో మాజీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు ఇంటి ప్రాంగణంలో... మంగళవారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల,నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జోగి రమేష్ పాల్గొని ఈ సందర్భంగానే దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ.... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పుడే జి.కొండూరు మండల జడ్పిటిసి,ఎంపీపీ అత్యధిక గ్రామపంచాయతీ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.ఈరోజు మండల జడ్పిటిసి, ఎంపీపీ,గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడం పెద్ద లెక్క కాదన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని వైకాపా నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, బూతు కన్వీనర్లు,మహిళా నాయకులు అందరూ ఐక్యతగా ఏర్పడి పార్టీ గెలుపు కోసం,అభ్యర్థి గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలని జోగి రమేష్ తెలిపారు. అలాగే గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయ లేదన్నారు. ఒకవైపు నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,మంత్రులపై అక్రమ కేసులు బనాయిస్తూ, నిర్బంధనకు గురి చేస్తున్నాడన్నారు.అలాగే గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలకు అనేక మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. బీసీ వర్గాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానని చెప్పారని,కానీ 60 సంవత్సరాలు నిండిన వారికి కూడా కొత్త పెన్షన్లు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అలాగే ఆరోగ్యశ్రీ పథకాలను సమర్థవంతంగా అమలుపరిచి ఎందరో ప్రాణాలను కాపాడారన్నారు. నేడు ఆరోగ్యశ్రీ కొన్ని వర్గాలకే అమలు జరుగుతుందన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలను నిర్మించాడని,అంగన్వాడి కేంద్రాలను నిర్మించాడని నాడు... నేడులో భాగంగా నూతనంగా పాఠశాలను నిర్మించడమే కాకుండా... ప్రాథమిక వైద్యశాలను నిర్మించి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నేడు చంద్రబాబు హయాంలో చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదని, చేయూత ఆసరా పథకాలను అటక ఎక్కించారని, పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలను ఇస్తానని చెప్పి.. ఇప్పటివరకు ఒక ఎకరం భూమి కూడా కొనలేదని, చంద్రబాబును ఎదయ్య పట్టారు. చంద్రబాబు పాలన పేదవాడికి.. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. తాగునీరు లేక ఒకవైపు ప్రజలు అలాగే సాగునీరు లేక మరొకవైపు రైతులు అలమటిస్తుంటే. మైలవరం నియోజకవర్గం లోని ఒక చిన్న చంద్రగూడెం గ్రామంలో 22 బెల్ట్ షాపులు ఉన్నాయని... నీళ్ల పంపులు మాత్రం 17 మాత్రమే ఉన్నాయని, తాగు నీటిని కూడా అందించలేని చంద్రబాబు..మద్యం ఏరులై పారుతుందని జోగి రమేష్ ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు ఐక్యతగా ఏర్పడి, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సీట్లను గెలుపొందటానికి జగనన్న సైనికులు లాగా ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని జోగి రమేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగానే మాజీ జడ్పిటిసి మంద జక్రధరావు (జక్రి) మాట్లాడుతూ... రానున్న స్థానిక ఎన్నికల్లో జి. కొండూరు మండలంలో 22 గ్రామపంచాయతీలను 16 ఎంపీటీసీల ను అలాగే ఒక జడ్పిటిసిని గెలిపించుకోవడం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి అనేక



సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. నేడు చంద్రబాబు మాయ మాటలు చెప్పి...గారడీ చేష్టలతో కాలాన్ని గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తూనే వున్నారని 2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. ఈ సందర్భంగానే మాజీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు,వేములకొండ తిరుపతమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, కేడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, మాధవి,సుమన్ పలువురు వైకాపా నాయకులు రానున్న ఎన్నికలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందుల యేసు రాజు, వైస్ ఎంపీపీ కుప్పలా సుబ్బారావు, వైకాపా గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు,వైకాపా యువ నేత పజ్జురు తిరుపతిరావు, కో- ఆప్షన్ సభ్యులు షేక్.హుస్సేన్ పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభినయన్ - అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!

**జి.కొండూరు :(అక్టోబర్ 06,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లోని మండల పరిషత్ కమ్యూనిటీ హాలు నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవకు స్ఫూర్తి గా జరిగిన సేవా సంకల్ప్ అభినయన్ - అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలను బిజేపి నేతలతో కలిసి శాలువాతో సత్కరించారు, అనంతరం మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిబద్ధతతో పనిచేసే నాయకత్వానికి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నిదర్శనమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సమాజ నిర్మాణం, ప్రజా సేవ కోసం నిరంతరం



కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొల్లి నాగేశ్వరరావు, చిగురుపాటి లక్ష్మీ కే.సత్యవతి, వి.కృష్ణకుమారి, ఏమ్.వి.కే.



పద్మజ, సిహెచ్. మల్లేశ్వరరావు మైలవరం నియోజకవర్గ అంగన్వాడీ అధికారి, మండల సూపర్ వేజర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ కార్యకర్తలకు వైస్సార్సీపీ పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ

**దువ్వూరు,అక్టోబర్ 06 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పుల్లారెడ్డి పేట గ్రామంలో వైసీపీ కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కార్డులను వైఎస్ఆర్సిపి నాయకులు డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం కార్యకర్తలు అందరికీ గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఇరగంరెడ్డి వీరమ్మ, మాజీ ఉప మండలాధ్యక్షులు ఇరగంరెడ్డి విజయ గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసి సభ్యురాలు ఇరగంరెడ్డి స్వర్ణ ఓబుళమ్మ, వైసీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, ఇరగంరెడ్డి వీరారెడ్డి,నారాయణ రెడ్డి, ములే వెంకట సుబ్బారెడ్డి, రామాంజనేయులరెడ్డి, జొన్నవరం వీరారెడ్డి, చంద్రఓబుళరెడ్డి,



నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో పచ్చదనం కోసం ముందడుగు




**ప్యాపిలి: ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 6** ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చదనం పెంపులో భాగంగా ఎర్త్ పిట్స్ లో బెడ్ లను సిద్ధం చేశారు. మొక్కలు నాటేందుకు వీలుగా పిట్స్ లో మట్టి, ఎరువు వేసి బెడ్స్ తయారు చేశారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపై గ్రామ పంచాయతీ సిబ్బందికి, హరిత రాయబారులకు అధికారులు తగు సూచనలు చేశారు.ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవో ప్రభాకర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, హరిత రాయబారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎంఎస్ఎఫ్ మీటింగ్‌కు బయలుదేరిన ప్యాపిలి యూత్



**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి అక్టోబర్ 6** ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఉదయం 4 గంటలకు బయలుజేరారు 06-10-2026 తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఫ్) మీటింగ్‌కు ప్యాపిలి నుండి యూత్ బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ మరియు యూత్ నాయకులు జక్కులేరు రాజశేఖర్, యు. వెంకటేష్, కె. సిద్ధార్థ, ఎన్. రమేష్, కమలాకర్, రాముడు, తిమ్మరాజు, రాజేష్, తిమ్మయ్య, ఓబులపతి, విజయ్, శ్రీరాములు, అంజి, ఆంజనేయులు తదితరులు పాల్గొని బయలుదేరారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన పెదిరెడ్ల సురేష్

**--దాడిశెట్టి రాజా సమక్షంలో మర్యాదపూర్వక కలయిక**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కాకినాడ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ రైతు విభాగం సంయుక్త కార్యదర్శి, తొండంగి మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు పెదిరెడ్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. తుని నియోజకవర్గ పలువురు వైసీపీ నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసే అవకాశం కల్పించిన కాకినాడ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు పెదిరెడ్ల సురేష్ కృతజ్ఞతలు తెలియచేసారు.

## దువ్వూరులో 'బలిజ చైతన్య సదస్సు' కరపత్రాల ఆవిష్కరణ

**ఈ నెల 25న జరిగే సదస్సును విజయవంతం చేయాలని నాయకుల పిలుపు**



**దువ్వూరు,అక్టోబర్ 06 ( ప్రజా జ్యోతి )** రాష్ట్రంలో బలిజ కులస్థులను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని రాయలసీమ మహాబలిజ సంక్షేమ సంఘం నాయకులు మిద్దె శాంతి రాముడు స్పష్టం చేశారు. కడప నగరంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న "బలిజ చైతన్య సదస్సు"కు సంబంధించిన ప్రచార కరపత్రాలను మంగళవారం సంఘం నాయకులు దువ్వూరు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో బలిజలు తమ హక్కులను సాధించుకోవడానికి ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. బలిజల అభ్యున్నతి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ చైతన్య సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బలిజ కుల బాంధవులు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ నెల 25న జరిగే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాశం లక్ష్మీ నరసయ్య, కార్యక్రమ సమన్వయకర్త పసుపులేటి వెంకటేష్,కాపునాడు జేఏసీ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్,నాయకులు సుంకర రవిశంకర్, సమతం రాము,రామాంజనేయులు, పట్టారు అరవింద్, బండి ప్రసాద్, గోపి గిరిబాబు,గాజుల జయరాం, దీటి హరి, దీటి గోపాల్, ముద్దం రమణ తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,